01ATP24F_01ATP24F.qxd 24-04-2025 PM 11:33 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శుక్రవారం 25 ఏప్రిల్ 2025 పేజీలు : 04

డీఎస్సీ ఆన్లైన్ కోచింగ్‌ను సద్వినియోగం చేసుకోండి

- బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు యస్.సవిత

మాట్లాడుతున్న మంత్రి సవిత

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 24 ప్రభాతవార్త

డిఎస్సి రాస్తున్నా ప్రతి విద్యార్థి ఆన్లైన్ ఉచిత శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ, ఆర్థికంగా బలహీన వర్గాల సంక్షేమం, చేనేత, జౌళీ శాఖ మంత్రి ఎస్ సవిత పేర్కొన్నారు. విజయవాడలోని కార్యాలయంలో ఆన్లైన్ శిక్షణ తరగతులను ప్రారంభించారు. ముఖ్య అతిథిగా మంత్రి ఎస్.సవిత, ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎస్.సత్యనారాయణ, డైరెక్టర్ బిసి సంక్షేమ శాఖ డైరెక్టర్ ఏ.మల్లికార్జునతోపాటు అధికారులు పాల్గొన్నారు. నేపథ్యంలో నగరంలోని బిసి స్టడీ సర్కిల్‌లో ఆన్లైన్ శిక్షణ తరగతులను లైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మంత్రి సవిత మాట్లాడుతూ..ఆన్లైన్ శిక్షణ తరగతులను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకుంటూ , ఉద్యోగాలు సంపాదించాలన్నారు. గత ప్రభుత్వంలో ఉద్యోగాలు లేక నిరుద్యోగులు చాలా ఇబ్బందులకు గురయ్యారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పిన విధంగానే మొదటి సంతకం డీఎస్సీ పైన చేసి మాట నిలబెట్టుకున్నారు అన్నారు. ఈ శిక్షణ తరగతులు 24/7 ఉంటాయన్నారు. గతంలో ఆఫ్ లైన్ శిక్షణ తరగతులు నిర్వహించామన్నారు. ప్రిన్సిపల్ సెక్రెటరీ సత్యనారాయణ మాట్లాడుతూ.. కార్పొరేట్ సంస్థల దీటుగా స్టడీ సర్కిల్లో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం కల్పించిన ఈ సదావకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం డైరెక్టర్ బీసీ స్టడీ సర్కిల్ సుమన జయంతి, బీసీ సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ కుష్బూ కొఠారి, విద్యార్థులకు ఆప్ ఎలా ఇన్స్టాల్ చేసుకోవాలో సూచించారు. ప్రతి ఒక్కరూ శిక్షణా తరగతులను ప్రణాళికబద్ధంగా చూసుకుంటూ పరీక్షలలో ఉత్తీర్ణత సాధించి అనంత కీర్తిని నిలబెట్టాలన్నారు. కార్యక్రమంలో బిసి స్టడీ సర్కిల్ సిబ్బంది పాల్గొన్నారు.

సమిష్టిగా శత జయంతిని విజయవంతం చేద్దాం

-ఉద్ఘాటించిన ఆర్.జె.రత్నాకర్, ఎమ్మెల్యే, మాజీ మంత్రి

పుట్టపర్తి అభివృద్ధిపై చర్చించుకుంటున్న ఆర్.జె.రత్నాకర్,ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిలు

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఎమ్మెల్యే పల్లెసింధూరరెడ్డి, ఆర్.జె.రత్నాకర్ సతీమణి

శ్రీసత్యసాయి జిల్లా, ఏప్రిల్ 24, ప్రభాతవార్త ప్రతినిధి:

శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మరియుకూటమి ప్రభుత్వం పరిస్పర సహకారంతో శతజయంతి వేడుకలను సమిష్టిగా విజయవంతం చేద్దామని శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్, ట్రస్టీ ఆర్.జె.రత్నాకర్, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిలు ఉద్ఘాటించారు. గురువారం భగవాన్ సత్యసాయి బాబా ఆరాధన ఉత్సవాలలో భాగంగా హిల్ వ్యూ స్టేడియంలో ఏర్పాటు చేసిన మహానారాయణ సేవ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు అన్నప్రసాదాలతో పాటు ఆడవారికి చీర, మగవారికి ధోవతి నూతన వస్త్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో మహా నారాయణ సేవ నిర్వహించుకోవడం ఆనందరంగా ఉందని, దాదాపుగా 30 వేలమంది భక్తులు భగవాన్ సత్యసాయి ఆరాధనోత్సవాలకు హాజరై పండుగ వాతావరణంలో మహా నారాయణసేవలో పాల్గొనడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. రానున్న భగవాన్ సత్యసాయిబాబా శతజయంతి ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రసాదం స్కీం ద్వారా సత్యసాయిబాబా నడియాడిన ఈ ప్రాంతాన్ని టూరిస్ట్ డెస్టినేషన్‌గా ఏర్పాటు చేసుకుందామని పిలుపునిచ్చారు. అందులో భాగంగానే మెడిటేషన్, యోగ, చిల్డ్రన్ పార్క్స్, వాకింగ్ ట్రాక్స్ వాహనాలునిలుపు స్థలాలు భక్తులకు రిసార్ట్స్ ముఖ్యమైన ప్రదేశాలలో బాబా విగ్రహాలను ఏర్పాటు చేయడం తో పాటు ఈ పథకం ద్వారా అభివృద్ధి చేసుకుందామన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం విడుదల చేసిన నిధులు 60 శాతం రోడ్లకే వెళ్లిటట్లు ఉన్నాయని, అవికాకుండా కేంద్ర ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి పుట్టపర్తికి ప్రత్యేక నిధులు వచ్చేలా కృషి చేద్దామని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిలతో సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ సభ్యులు ఆర్జే రత్నాకర్ చర్చించారు.

మహానారాయణ సేవలో అన్నదానం చేస్తున్న ఆర్.జె.రత్నాకర్, మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిలు

పుట్టపర్తికి దేశ, విదేశాల భక్తులు వస్తుంటారని వారి అవసరాల నిమిత్తం శాశ్వత ప్రాతిపదికన టాయిలెట్లు, పార్కింగ్ స్థలాలు భవనాలతో పాటు చిత్రావతి సుందరీకరణ రోడ్ల అభివృద్ధి పరచటం తదితర కార్యక్రమాల కొరకై ప్రసాదం స్కీమ్ ద్వారా నిధులు కేటాయించేందుకు కేంద్రప్రభుత్వంతో సమన్వయం చేసుకొని నిధులు సమకూర్చుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తిని అభివృద్ధి చేసుకునేందుకు తాను ముందువరుసలో ఉంటానని అందులో భాగంగానే కేంద్ర ప్రభుత్వ పెద్దలతో చర్చించి అదనపు నిధులను తీసుకువచ్చేందుకు మనం సమిష్టిగా కృషిచేద్దామని ఆయన పేర్కొన్నారు. అలాగే పుట్టపర్తిని పర్యాటక కేంద్రంగా అగ్రగామిగా నిలిపేందుకు అహర్నిశలు కృషి చేస్తామన్నారు.

కూటమి నేతలు..నాడు నమ్మించి, నేడు మోసం చేశారు

- బాబును నమ్మితే జనాన్ని నట్టేట ముంచారు
- గడపగడపలో మాజీ మంత్రి ఉషశ్రీచరణ్..గోరంట్లలో కాఫీ విత్ గుడ్ మార్నింగ్
- గోరంట్లలోని 4వ వార్డులో ప్రజలతో మమేకమై సమస్యలను అడిగి తెలుసుకున్న వైనం
- కాఫీ విత్ వైసిపి క్యాడర్ పేరుతో మాజీ మంత్రి వైసిపి జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీచరణ్ కార్యక్రమాలు

ప్రజలకు అభివాదం చేస్తున్న మాజీ మంత్రి

సంక్షేమ పథకాల గురించి అడిగి తెలుసుకుంటున్న పార్టీ జిల్లా అధ్యక్షురాలు

గోరంట్ల, ఏప్రిల్ 24 ప్రభాతవార్త

గత ఎన్నికల్లో కూటమి నేతల హామీలను జనం నమ్మి ఓట్లు వేస్తే ఆఖరికి ఆ జనాన్ని నట్టేట ముంచారని కూటమి నాయకులు చేస్తున్న మోసాలను గుర్తించాలని గడపగడపలో జనాన్ని చైతన్య పరుస్తూ కాఫీ విత్ కార్యక్రమాల్లో మాజీ మంత్రి, శ్రీసత్యసాయి జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఉషశ్రీచరణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాఫీ విత్ వైసిపి క్యాడర్ పేరుతో గురువారం ఉదయం గోరంట్ల పట్టణంలోని 4వవార్డు పరిధిలో స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల కన్వీనర్ వీరనారాయణరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి, పట్టణాధ్యక్షులు మేదర శంకర, మేజర్ పంచాయతీ ఉపసర్పంచ్ రాజారెడ్డి, గంపల రమణారెడ్డి, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు, పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు నార్సింపల్లి రఘురామిరెడ్డి, పోతుల రామకృష్ణారెడ్డి, పుడగుండ్లపల్లి వెంకటశివారెడ్డి, మండల ఎంపిపి ప్రమీల భర్త మూర్తి, వార్డు మెంబర్ సుబహాన్, లక్ష్మిరెడ్డి తదితరుల ఆధ్వర్యంలో 4వవార్డులో గడపగడపలో ప్రజలతో మమేకమయ్యారు.

ఈ సందర్భంగా ఆమె ప్రజలతో మాట్లాడుతూ నాడు జగనన్న హయాంలో అమలు అయినా అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి గుర్తు చేస్తూ నేడు అధికారంలో వున్న కూటమి ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న మోసాలను వివరిస్తూ ముందుకు సాగారు. ఇప్పటికైనా చంద్రబాబు మాటలు నమ్మి మోసపోకూడదని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో జొన్న ఆంజనేయులు, దిగువపల్లి నాగభూషణ్‌రెడ్డి, కమ్మవారిపల్లి అంగడి నారాయణరెడ్డి, నబిరసూల్, చలమయ్యగారిపల్లి రామచంద్రారెడ్డి, జీనంవాండ్లపల్లి సాయి, గుడిసె నాగరాజు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్ సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ హయాంలో సొంత పార్టీ వారికే యంత్ర పరికరాలు వచ్చాయి

- కూటమి వచ్చాకే రైతులందరికీ యంత్రపరికరాలు అందుతున్నాయి - వ్యవసాయ యంత్ర పరికరాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పరిటాల సునీత
- మూడు మండలాల రైతులకు 25లక్షల యంత్ర పరికరాలు పంపిణీ - ఉపాధి హామీ ద్వారా వచ్చే పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచన

వ్యవసాయ పరికరాలను అందజేస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

ఎమ్మెల్యేను సన్మానిస్తున్న టిడిపి నేతలు, రైతులు

రాప్తాడు, ఏప్రిల్ 24 ప్రభాతవార్త

గత ఐదేళ్ల వైసీపీ పాలనలో తమ సొంత పార్టీలోని కొందరు రైతులకు మాత్రమే యంత్ర పరికరాలు, ట్రాక్టర్లు వంటివి వచ్చాయని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక అర్హులైన ప్రతి రైతుకు యంత్ర పరికరాలు అందిస్తున్నామన్నారు. రాప్తాడు ఎంపీడీఓ కార్యాలయంలో వ్యవసాయ యాంత్రీకరణ పరికరాల పంపిణీ చేపట్టారు. ముందుగా ఎమ్మెల్యే సునీత కార్యాలయం ఆవరణంలో ఉంచిన యంత్రాలను పరిశీలించారు. వాటి పనితీరు గురించి ఆరా తీశారు. అలాగే అవి రైతులకు ఎలా ఉపయోగపడుతాయన్నది కూడా తెలుసుకున్నారు. ఆ తర్వాత వ్యవసాయ అధికారులు శాలువా, గజమాలతో ఎమ్మెల్యే సునీతను ఘనంగా సత్కరించారు. అనంతరం రైతులకు యంత్రాలను పంపిణీ చేశారు. వీటిలో కల్టివేటర్ స్ప్రింగ్, రిజిడ్, స్ట్రింగ్, పవర్ స్ప్రేయర్, వీడర్, టిల్లర్, లెవలింగ్ బ్లేడ్, రోటావేటర్, బండ్ ఫార్మర్, బాటరీ స్ప్రేయర్, సీడ్, ఫెర్టిలైజర్ డ్రిల్ వంటి పరికరాలు ఉన్నాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ.. రాప్తాడు, అనంతపురం రూరల్, ఆత్మకూరు మండలాల్లోని 35మంది రైతులకు 25లక్షల విలువైన పరికరాలు అందించామన్నారు. ఇందులో 13లక్షలు రైతులు చెల్లిస్తే.. 12లక్షలు సబ్సిడీ ఉంటుందన్నారు. గతంలో ఇదే మూడు మండలాల రైతులకు 25లారీల్లో డ్రిప్పు, స్ప్రింక్లర్లు అందించినట్టు చెప్పారు. గత ప్రభుత్వంలో ఐదు ఎకరాల వరకు మాత్రమే డ్రిప్పు, స్ప్రింక్లర్లు అందించారని.. అయితే తాము ఈ అంశాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి.. అసెంబ్లీలో చర్చించిన తర్వాత 10ఎకరాల వరకు సబ్సిడీతో డ్రిప్పు, స్ప్రింక్లర్లు అందించేలా నిర్ణయం తీసుకున్నారన్నారు. అనంతపురం జిల్లా రైతులకు ఏ సమస్య ఉందని చెప్పిన ముఖ్యమంత్రి చంద్రబాబు వెంటనే స్పందిస్తున్నారని.. వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు కూడా ఏది అడిగినా వెంటనే చేస్తున్నారన్నారు. ఉపాధి హామీ ద్వారా పండ్లతోటల పెంపకంతో పాటు పలు రకాల పథకాలు వస్తున్నాయని.. వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. దీనిని కేవలం డబ్బు కోసం మాత్రమే చూస్తే మీకు ఎలాంటి ఉపయోగం ఉండదని.. పండ్ల తోటలను ఆరేళ్లు పోషిస్తే.. ఆ తర్వాత మిమ్మల్ని 20 నుంచి 30ఏళ్లు పోషిస్తాయన్నారు. ఇంకా అర్హులైన రైతులందరికీ త్వరలోనే యంత్ర పరికరాలు అందిస్తామని ఎమ్మెల్యే సునీత తెలిపారు.

స్వచ్ఛ ఆంధ్ర (గ్రామీణ) రాష్ట్ర స్థాయిలో ఉత్తమ అవార్డు అందుకున్న అనంతపురం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

అనంతపురం కలెక్టరేట్, ఏప్రిల్ 24 ప్రభాతవార్త

స్వచ్ఛ ఆంధ్ర (గ్రామీణ) కార్యక్రమాల అమలులో రాష్ట్ర స్థాయిలో ఉత్తమ అవార్డును అనంతపురం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ అందుకున్నారు.

గురువారం అమరావతి పరిధిలోని మంగళగిరిలో వున్న సికె కన్వెన్షన్ హాల్‌లో పంచాయతీరాజ్‌శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం-2025 కార్యక్రమంలో రాష్ట్ర స్థాయిలో ఉత్తమ అవార్డును రాష్ట్ర ఉపముఖ్య మంత్రి పవన్‌కళ్యాణ్ చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ అందుకున్నారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఓడిఎఫ్ ప్లస్ కింద స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో పూర్తిస్థాయి నిర్వహించి అన్నింటినీ ఓడిఎఫ్ ప్లస్ మోడల్ గ్రామాలుగా తీర్చిదిద్దడం జరిగింది.

ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న కలెక్టర్ వినోద్‌కుమార్

స్వచ్ఛ ఆంధ్ర (గ్రామీణ) కార్యక్రమాల నిర్వహణలో ఉత్తమ పనితీరు కనబరిచినందుకు అనంతపురం జిల్లా కలెక్టర్‌కు రాష్ట్రస్థాయిలో ఉత్తమ అవార్డును బుధవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం జరిగింది. ఈ మేరకు గురువారం జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ చేతుల మీదుగా శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ టిఎస్.చేతన్ కూడా ఉత్తమ అవార్డును అందుకున్నారు.

స్వచ్ఛ్ ఆంధ్ర గ్రామీణ్ అవార్డు అందుకున్న జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్

శ్రీసత్యసాయి జిల్లా, ఏప్రిల్ 24, ప్రభాతవార్త ప్రతినిధి:

రాష్ట్ర ప్రభుత్వం శ్రీసత్యసాయి జిల్లా వ్యాప్తంగా "స్వచ్ఛ్ ఆంధ్ర గ్రామీణ్' 'లో విశిష్ట ప్రతిభ కనపరిచినందుకు అవార్డు అందించింది. రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో అనంతపురం నిలువగా, ద్వితీయ స్థానంలో శ్రీసత్యసాయి జిల్లా నిలిచాయి. ఈ మేరకు గురువారం విజయవాడలో జరిగిన జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవ వేడుకలలో రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ ట.ఎస్.చేతన్ అవార్డు అందుకున్నారు. ఈ అవార్డును అందుకోవడం పట్ల పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ చొరవతో అధికారులు ప్రజలను చైతన్య పరచి సమిష్టి కృషితో పారిశుద్ధ్య పనులు చేపట్టడం ద్వారా ఈ అవార్డు దక్కిందని పలువురు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్

సత్యసాయి సేవలో ధన్యజీవులు

పుట్టపర్తి రూరల్ ఏప్రిల్ 24 ప్రభాతవార్త:

ఆదర్శ సేవాదళ్ సభ్యుడు రోమన్ ఐఎఫ్ఎస్ ఉన్నతమైన ఉద్యోగంలో ఉంటూ సత్యసాయి సేవా మార్గంలో పయనిస్తున్న ఆదర్శ సేవాదళ్ సభ్యునిగా రొమెల్ ఐఎఫ్ఎస్ స్ఫూర్తిదాయకం. ఇతను భారత విదేశాంగ వ్యవహారాల దౌత్యవేత్తగా సుమారు 25 సంవత్సరాలు పని చేశారు. ఈ విభాగంలో 14 దేశాలలో భారతదేశం తరఫున విశేషమైన సేవలు అందించారు. ఖండాలు దాటిన సత్యసాయి సేవను కొనసాగించారు. వారి సేవ నిరతి సేవ స్ఫూర్తి ఎలాంటిదంటే,సాయి సేవలను పూర్తిస్థాయిలో నిర్వహించడానికి 2010 లో వాలంటరీ రిటైర్మెంట్ ను తీసుకున్నారు. నాటి నుండి నేటి వరకు నిర్విరామంగా నామస్మరణను, సాయి సేవను కొనసాగిస్తున్నారు. మారుమూల గ్రామాలలో సైతం నగర్ సంకీర్తనలను, బాలవికాస్ శిక్షణ కార్యక్రమాలను, ఇంటింటికి హృదయ హృదయాలకు చేరేంతవరకు సేవను కొనసాగిస్తామన్నారు. సత్య సాయి బాబా తో వారికున్న అనుబంధాలను, అనుభూతులను మరువలేనివన్నారు. సత్యసాయి బోధించిన మార్గంలో పయనిస్తే ఉన్నతమైన దానాన్ని పొందగలమన్నారు.

స్వామితో అనుబంధం వేయి జన్మల అదృష్టం : వెంకట్రావు ఆదాయపు పన్ను అధికారి :

సత్యసాయిబాబాతో తనకు ఉన్న అనుబంధం ఎన్నో జన్మల పుణ్యఫలంగా భావిస్తున్నట్లు ఆదాయప్పన్ను అధికారి వెంకట్రావు తెలిపారు. జీవితంలో ఉన్నతమైన శిఖరాలను అధిరోహించాలి అంటే , సత్యసాయి బోధించిన మానవతా విలువలతో కూడిన విద్యను అభ్యసించాలన్నారు. నేటి విద్యా తెలివితేటలు పెంచుతుంది కానీ గుణమును పెంచదన్నారు. భారతీయ విద్య అంటే సామాజిక స్పృహ ఆధ్యాత్మిక దృక్పథాల బోధనే అని బాబా తనతో తెలిపారు అన్నాడు. ఉద్యోగపరంగా అధిక ఒత్తిడిలో ఉన్నప్పటికీ వాటిని జయించడానికి సాయి నామము ఒకటే మూలమన్నారు. సత్యసాయి బాబాతో అనేక మధురానుభూతులు, అనుభవాలు కలిగి ఉండటం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.

ప్రజల భద్రత, రక్షణ ధ్యేయంగా విజిబుల్ పోలీసింగ్

- జిల్లా ఎస్‌పి పి.జగదీష్

రోడ్డు భద్రత గురించి అవగాహన కల్పిస్తున్న పోలీసులు

అనంతపురం కలెక్టరేట్, ఏప్రిల్ 24 ప్రభాతవార్త

ప్రజల భద్రత, రక్షణ ధ్యేయంగా, ట్రాఫిక్ నియంత్రణ కోసం జిల్లాలో పోలీసులు విజిబుల్ పోలీసింగ్ నిర్వహిస్తున్నారు. జిల్లా ఎస్‌పి పి.జగదీష్ ఆదేశాల మేరకు జిల్లాలోని వివిధ పోలీస్‌స్టేషన్ల పరిధిలో ఆయా పోలీసులు విజిబుల్ పోలీసింగ్ మరింత బలోపేతం చేశారు. ఇందులో భాగంగా జిల్లాలోని జాతీయ, రాష్ట్రీయ, జిల్లా రహదారులతో పాటు ముఖ్య కూడళ్లలో లా అండ్ ఆర్డర్, స్పెషల్ పార్టీ బృందాలు, ట్రాఫిక్ పోలీసులు ముమ్మరంగా వాహనాల తనిఖీలు చేపట్టారు. మోటార్ వాహనాలు చట్టం ప్రకారం నియమ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేస్తున్నారు. విజిబుల్ పోలీసింగ్‌లో వాహన చోదకులు ట్రిపుల్ రైడింగ్, వాహనానికి సరైన నెంబర్ ప్లేట్లు లేనివారిని, వాహన సంబంధిత రికార్డులు లేనివారిని, హెల్మెట్ లేకుండా మోటార్ సైకిల్ నడిపే వ్యక్తులను, సెల్ ఫోన్ డ్రైవింగ్, రాష్ డ్రైవింగ్ చేసే వారిని గుర్తించి, వారికి జిల్లా పోలీస్ అధికారులచే రోడ్డు భద్రతా, మోటార్ వాహనాల చట్టం నియమ నిబంధనలు గురించి అవగాహన కల్పిస్తున్నారు.

ఆధిపత్య పోరుతో ఆగిన ఉపాధి హామీ పనులు

నారాయణ సేవలో పాల్గొన్న వేలాదిమంది భక్తులు

పంచాయితీ రాజ్ వ్యవస్థ బలోపేతంతోనే గ్రామస్వరాజ్యం సాధ్యం

4

పుట్టపర్తిలో వైభవంగా సత్య సాయి ఆరాధన మహోత్సవం..

కరెంటుకు కరెన్సీ కనెక్షన్

ఆ ఊర్లకు అపర భగీరథుడు

విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో ప్రభుత్వ విప్

డి.హీరేహాళ్, ఏప్రిల్ 24 ప్రభాతవార్త:

ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివవాసులను సన్మానిస్తున్న తెదేపా నాయకులు.

మండల పరిధిలోని తిమ్మలాపురం గ్రామం నందు నూతనంగా నిర్మించిన శ్రీ ప్రసన్న ఆంజినేయస్వామి దేవస్థానంలో స్వామివారి విగ్రహం ప్రతిష్టాపన మరియు ధ్వజస్థంభం ఏర్పాటు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవస్థానంలో స్వామివారిని దర్శించుకొని ఆలయం అర్చకులు కాలవ శ్రీనివాసులుకి వేద మంత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాయదుర్గం మార్కెట్‌యార్డు ఛైర్మెన్ హనుమంతరెడ్డి, సోమలాపురం ఎంపిటిసి మొండి మల్లికార్జున, అంగడి రాజశేఖర్, కురుబ శేఖర్, నాగలాపురం మాజీ ఎంపిటిసి వెంకటేశులు, తిమ్మయ్య, తలారి నారాయణస్వామి, బి.సంగప్ప, తిమ్మాలాపురం రాజేష్, సురేంద్ర, కురుబ బొజ్జప్ప తదితరులు పాల్గొన్నారు.

జాతీయ పంచాయితీరాజ్ దినోత్సవం.

డి.హీరేహాళ్, ఏప్రిల్ 24 ప్రభాతవార్త:

మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేస్తూ నివాళులర్పించిన ఎంపిడిఓ, సిబ్బంది

మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల అభివృద్ధి అధికారి దాస్‌నాయక్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి జాతీయ పంచాయితీరాజ్ దినోత్సవం నిర్వహించారు. గురువారం జాతీయ పంచాయితీరాజ్ దినోత్సవం పురస్కరించుకుని డి.హీరేహాళ్ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ, ఈఓఆర్‌డి యోగానంద, పాలనాధికారి బలరాంరావు, కార్యాలయపు సిబ్బంది తో కలిసి జాతీయ పంచాయితీ దినోత్సవం కార్యాక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా వేసవి దృష్ట్యా కార్యాలయంకు వివిధ పనులపై వచ్చే ప్రజల సౌకర్యం కోసం ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రంను ఎంపిడిఓ సిబ్బందితో కలిసి ఏర్పాటు చేశారు.



చలివేంద్రం ప్రారంభించిన ఎంపిడిఓ

కేజిబివిలో సత్తాచాటిన విద్యాకుసుమాలు.

బ్రహ్మ సముద్రం ఏప్రిల్ 24 ప్రభాతవార్త

కావ్య, స్పందన, స్నేహ

మండల కేంద్రం లోనికేజీ బివిలో పాఠశాలలో 10 వ తరగతి మొత్తం 37 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 20 మంది పాస్ కావడం 17.మంది విద్యార్థులు ఫెయిల్ కావడం జరిగింది.వారిలో కావ్య 483.స్పందన 471.స్నేహ 446.ఉత్తీర్ణత సాధించారని కేజీబీవి ఎస్ ఓ మహా లక్ష్మీ తెలియ చేశారు.

పది ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

కంబదూరు, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

చందన, బెస్తవంశీ, పావని

పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రతిభా కనబరిచారు. కంబదూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి చందన 600 మార్కులకు గాను 565 మార్కులు సాధించి ప్రతిభను చాటుకుంది. ఈ విద్యార్థిని తల్లిదండ్రులు కూలి పనులకు వెళ్లి చందనను చదివిస్తున్నారు.ఈ పేదింటి ఆణిముత్యం ఉన్నత చదువులను చదువుకోవాలంటే ఆర్థికంగా చేయూతనిచ్చే దాతలు ముందుకు రావాలని విద్యార్థిని తల్లిదండ్రులు కోరుచున్నారు. అదే పాఠశాలలో బెస్త వంశీ అనే విద్యార్థి 539 మార్కులతో ఉత్తీర్ణత సాధించారు.అంతే కాకుండా కంబదూరు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయానికి చెందిన పావని 531 , జయంతి 521, దీపిక 511 మార్కులతో ఉత్తీర్ణత సాధించి తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ సందర్భంగా కంబదూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాగరాజు, కస్తూరిబా గాంధీ ప్రిన్సిపల్ రూప విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

పహల్గాం ఉగ్రదాడిని ఖండిస్తూ లక్ష్మంపల్లి గ్రామంలో కొవ్వొత్తుల నిరసన.

శెట్టూరు, ఏప్రిల్జ్ 24 ప్రభాతవార్త.

కొవ్వొత్తులతో నిరసన చేస్తున్న దృశ్యం

మండలంలోని లక్ష్మంపల్లి గ్రామంలో గ్రామస్తులు పహల్గామాలో జరిగిన ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించారు. ఈ దాడిలో అమరులైన వారికి నివాళులర్పిస్తూ, శాంతికి విఘాతం కలిగించే విధంగా జరిగే ఉగ్రవాద చర్యలను నిరసిస్తూ గ్రామంలోని యువత, పెద్దలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కొవ్వొత్తులతో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బంగారు మల్లారెడ్డి మాట్లాడుతూ పహల్గామాలో జరిగిన ఈ అమానవీయ దాడి ప్రతి భారతీయ హృదయాన్ని తడిమింది. అమరుల త్యాగాలు వృథా కావు. ఉగ్రవాదాన్ని తుడిచిపెట్టేందుకు దేశప్రజలంతా ఐక్యంగా ఉండాలి. మన వారిపై జరిగిన ఈ దాడి దేశ భద్రతను లెక్కచేయకపోవడం కాదు, మన సహనాన్ని పరీక్షించడమే. కానీ మన పోరాట స్ఫూర్తి దీనికి సమాధానం ఇస్తుంది అన్నారు. దేశ భద్రత కోసం ప్రాణాలు అర్పించిన వారిని స్మరించుకున్నారు. ఇలాంటి దాడులు మళ్లీ జరగకుండా ఉండేందుకు ప్రతి పౌరుడూ సంయమనం పాటిస్తూ దేశభక్తిని చూపాలి అని తెలియజేసారు గ్రామస్థులు ఉగ్రవాదాన్ని తిప్పికొడదాం ఉగ్రవాదం నశించాలి జై భారత్ అనే నినాదాలు వెలిబుచ్చుతూ ప్రగాఢ భావోద్వేగంతో పహల్గాం దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి నిమిషం మౌనం పాటించి, సంతాపం తెలిపారు. గ్రామ పెద్దలు, యువ నాయకులు మాట్లాడుతూ, ఇలాంటి ఘటనలు దేశ శాంతి, భద్రతకు భంగం కలిగించేవని, మనమంతా ఐక్యంగా ఉండి ఉగ్రవాదాన్ని ఎదుర్కొనాల్సిన అవసరం ఉందని తెలిపారు. కార్యక్రమంలో బీటీ,వన్నూరు స్వామి ,మర్రి స్వామి రెడ్డి, వన్నూరు స్వామి,అనిల్,వినయ్, శ్రీధర్, జయరాజు, పెదరాయుడు, గంగాధర, ఎర్రిస్వామి, నాగరాజు, సీన, సురేష్, మారెన్న,మాదన్న,కళ్యాణ్,వన్నూరుస్వామి ,తేజ పాల్గొన్నారు.

మార్కెట్‌యార్డులో చలివేంద్రాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ కాలవ

రాయదుర్గం, ఏప్రిల్ 24 ప్రభాతవార్త:

చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్ కాలవ

పట్టణంలోని వ్యవసాయ మార్కెట్‌యార్డులో గురువారం ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు మార్కెట్ యార్డు ఛైర్మెన్ హనుమంత రెడ్డితో కలిసి చలింవేంద్రాన్ని ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్‌కు వివిధ గ్రామాల నుండి రైతులు వస్తుంటారని, వేసవిలో రైతులు, ప్రజల దాహార్తి తీర్చటానికి మార్కెట్‌యార్డు నిర్వాహకులు తీసుకున్న నిర్ణయం ప్రశంసనీయమన్నారు. ఇతరులకు స్ఫూర్తిగా నిలుందని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌యార్డు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సత్యసాయిబాబా ఆరాధనోత్సవం

మజ్జిగ పంపిణీ చేస్తున్న దృశ్యం

గుత్తి, ఏప్రిల్ 24 ప్రభాతవార్త

గుత్తి పట్టణంలో గురువారం భగవాన్ శ్రీసత్యసాయి సేవాసమితి ఆధ్వర్యంలో ఆరాధన మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీచౌక్ వద్ద ఏర్పాటు చేసిన శిబిరంలో రైతులకు, విద్యార్థులకు, ప్రజలకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సమితి కన్వీనర్ ఎన్.వి రమణ, నాయకులు సూర్యనారాయణరెడ్డి, విజయభాస్కర్‌చౌదరి, నారాయణ, రాజేంద్రకుమార్, అనిత, శ్రీదేవి, ఉష, భారతి, తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభ కనబరిచిన సెయింట్ మేరీస్ విద్యార్థులు

విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

గుత్తి, ఏప్రిల్ 24 ప్రభాతవార్త

గుత్తి ఆర్ఎస్‌లోని సెయింట్ మేరీస్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థి కౌసర్ 580/600 ప్రతిభ కనబరిచి మండల స్థాయిలో మూడం స్థానంలో నిలిచింది. అదేవిధంగా ఫాతిమా 580/600, కార్తీక్ 574/600 ప్రతిభ కనపరిచారు.. వీరిని గురువారం కరస్పాండెంట్ రెజీనా, ప్రిన్సిపల్ ఏజిలారాసి ఆధ్వర్యంలో సిబ్బంది అభినందించారు. హైస్కూల్లో 74 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా వారిలో 68 మంది 93 శాతం ఉత్తీర్ణులయ్యారు.

మల్లాపల్లి హైస్కూల్‌లో విద్యార్థుల మధ్య సత్యసాయి వర్ధంతి వేడుకలు

గోరంట్ల, ఏప్రిల్ 24 ప్రభాతవార్త



వర్ధంతి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

మండలంలోని మల్లాపల్లి పంచాయతీ పరిధిలోని ఎం.కొత్తపల్లి మండల్ పరిషత్ ప్రాథమిక పాఠశాలలో భగవాన్ శ్రీసత్యసాయిబాబా వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. సూర్య నారాయణరెడ్డి గురువారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా సత్యసాయి సేవాదళ్ సభ్యులు, సాయి భక్తులు అయిన ఎం.వెంకటరెడ్డి పూజా కార్యక్రమం నిర్వహించి సత్యసాయి గురించి ఆయన అనుభవాలు వివరించారు. ఉపాధ్యాయులు ఇ.సుధాకర్‌రెడ్డి, శ్రీసత్యసాయి బాబా గురించి చక్కగా వివరించి భజన కీర్తనలతో అలరించారు. ఇందులో భాగంగా ఖాజాపురం శ్రీరాములు, బత్తలపల్లి జగన్‌మోహన్ విద్యార్థులకు రైటింగ్ పాడ్స్, పెన్నులు అందించి వారి భక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు రవీంద్రారెడ్డి, శేఖర్‌రెడ్డి, రంగస్వామి, మల్లికార్జున, మౌలాలి, వెంకటేశప్ప, శ్రీనివాసులు, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం ప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

గోరంట్ల ఎంపిడిఓ కార్యాలయంలో పంచాయతీరాజ్ దినోత్సవ వేడుకలు

గోరంట్ల, ఏప్రిల్ 24 ప్రభాతవార్త

వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో గురువారం పంచాయతీరాజ్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది ఏఒ సూర్యనారాయణ, జూనియర్ అసిస్టెంట్ నవీన్‌కుమార్, సతీష్‌లతో పాటు ఉపాధి హామీ సిబ్బంది ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

కంబదూరులో పట్టపగలే ఇంట్లో చోరీ

కంబదూరు, ఏప్రిల్ 24, ప్రభాత వార్త

కంబదూరు మండల కేంద్రంలోని కోటవీధి కాలనీలో నివాసం ఉంటున్న కట్టా లక్ష్మీదేవీ ఇంట్లో పట్టపగలే గుర్తు తెలియని దొంగలు చోరీకి పాల్పడిన ఘటన గురువారం చోటు చేసుకుంది. బాధ్యత మహిళా తెలిపిన వివరాల మేరకు తాను ఇంటికీ గడియ వేసి బంధువుల ఇంటి వద్దకు వెళ్లానని తన భర్త నాగరాజు పాఠశాల వద్ద కూర్చొని సేద తీరుతుండగా మధ్యాహ్నం 12 గంటల సమయంలో గుర్తు తెలియని దుండగులు ఇంట్లోకి ప్రవేశించి బీరువాని ధ్వంసం చేసి 50వేల నగదును ఎత్తుకెళ్లినట్లు బాధితులు తెలిపారు. దీంతో వారు పోలీసులకు ఫిర్యాదు చేయగా ఎస్సై ప్రవీణ్ సిబ్బందితో కలిసి చోరీ జరిగిన ఇంటిని పరిశీలించి దొంగను పట్టుకుంటామన్నారు.

విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కాపు

మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డిని సన్మానిస్తున్న అభిమానులు.

డి.హీరేహాళ్, ఏప్రిల్ 24 ప్రభాతవార్త:

డి.హీరేహాళ్ మండల పరిధిలోని తిమ్మలాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ ఆంజినేయస్వామి దేవస్థానం నందు స్వామివారి విగ్రహ ప్రతిష్టాపన మరియు ధ్వజస్థంభం ఏర్పాటు కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కాపురామచంద్రారెడ్డి పాల్గొని పూజలునిర్వహించారు. ముందుగా గ్రామంలో కాపు అభిమానులు కురుబ బసవరాజు, గ్రామ సర్పంచ్ హనుమంతరెడ్డి, అమరేష్, రాము ఆధ్వర్యంలో కాపు రామచంద్రారెడ్డికి ఘనంగా స్వాగతం ఫలికారు. తదనంతరం దేవస్థానంలో స్వామి వారిని దర్శించుకొని ఆలయం అర్చకులు కాపు రామచంద్రారెడ్డికి వేద మంత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో పెద్దఎత్తున కాపు అభిమానులు వచ్చి ఆయనన్ను అప్యాయంగా ఫలకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల వైసీపీ కన్వీనర్ ఎం. బోయ వన్నూరుస్వామి, రాళ్ళ తిమ్మారెడ్డి, బొమ్మనహాళ్ చంద్రశేఖర్‌రెడ్డి, ఈశ్వరరెడ్డి, పులకుర్తి చంద్ర, ఓబుళాపురం మల్లికార్జున, పెద్ద ఆంజినేయ, విజయగౌడ, కోమారి, ధర్మేంద్ర గౌడ్, నాగలాపురం శివకుమార్, గన్నిగౌడ, ముకుంద, హొసగుడ్డం కెబి.మంజు, తిమ్మలాపురం రుద్రేష్, ఆనంద, అనిల్‌కుమార్, గణేష్, బాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

కరువు మండలంలో తాగునీటి ఎద్దడి నివారణ చర్యలు చేపట్టిన మంత్రి సత్య కుమార్ యాదవ్

తాడిమర్రి ఏప్రిల్ 24 (ప్రభాతవార్త)

తాగునీటి కోసం బోర్ వేస్తున్న హరీష్ బాబు

తాడిమర్రి మండలం చిల్లవారిపల్లిలో ఇటీవల తాగునీటి కొరత తీవ్రమైన నేపథ్యంలో, ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వము సంకల్పబద్ధంగా ముందడుగు వేయడం జరిగింది. గ్రామంలో నీటి ఎద్దడి అధికంగా ఉండటంతో, తాగు నీటి అందుబాటును మెరుగుపరిచేందుకు పంచాయతీ అధికారుల సమన్వయంతో నీటి టాంకర్ల ద్వారా తాగునీటి పంపిణీ చేయడం జరుగుతోంది. ప్రజలకు తక్షణ ఉపశమనం కల్పించేందుకు దీర్ఘకాలిక పరిష్కారంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, గురువారం చిల్లవారిపల్లిలో రెండు కొత్త బోర్లను వేయించారు. గ్రామ ప్రజలకు నిరంతరంగా తాగునీటి సరఫరా అందించాలనే దృఢ సంకల్పంతో ఈ బోర్ల పనులు చేపట్టారు. కొత్తగా వేయిస్తున్న బోర్ల పనులను మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు వెళ్ళి పర్యవేక్షించారు. పనుల పురోగతిని సమీక్షిస్తూ, వాస్తవిక పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించారు. ప్రజల భద్రత, ఆరోగ్య పరిరక్షణ దృష్ట్యా ప్రభుత్వము అనుసరిస్తున్న చర్యలు ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందిస్తున్నాయి. ప్రజల నిత్యావసరాలు తీరే వరకు ప్రభుత్వం పూర్తిగా మద్దతుగా నిలుస్తుందని మంత్రిగారు హామీ ఇచ్చారని హరీష్ బాబు తెలియజేశారు. నీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు భవిష్యత్‌లో మరిన్ని చర్యలు తీసుకోబడతాయని ఆయన తెలిపారు.

ఉగ్రదాడి మృతులకు పాస్టర్లు నివాళులు

ఉగ్రదాడుల కుటుంబాలు కొరకు ప్రత్యేక ప్రార్థనలు చేసిన పాస్టర్లు

గుమ్మఘట్ట ఏప్రిల్ 24 ప్రభాత వార్త

జమ్మూకాశ్మీర్ లోని పెహల్గామ్ లో ఉగ్రదాడిలో మరణించిన 28మంది భారత పౌరులకు రాయదుర్గం నియోజకవర్గం పాస్టర్స్ అసోసియేషన్ ఘన నివాళి సమర్పించింది. రాయదుర్గం నియోజకవర్గం పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షతన గురువారం రాయదుర్గం పట్టణంలోని కోతి గుట్ట హోసన్నా ప్రార్థన మందిరం లో థ్యాంక్యూ సిఎం కార్యక్రమంలో భాగంగా సమావేశంలో రాయదుర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు తనయుడు కాలవ భరత్ రాష్ట్ర మైనారిటీ అధ్యక్షులు ఈటె స్వామి దాస్ అనంతపురం జిల్లా అధ్యక్షులు నెహెమ్యా నాగరాజు కళ్యాణదుర్గం అధ్యక్షులు చల్లా కిషోర్ చౌదరి రాయదుర్గం నియోజకవర్గం పాస్టర్స్ టిడిపి పట్టణ అధ్యక్షులు పసుపులేటి నాగరాజు యూత్ అధ్యక్షులు రమేష్ తదితరులు ఉగ్రదాడిలో మరణించిన వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ మౌనం పాటించారు. భారత పర్యాటకులపై ఉగ్రవాదుల దుశ్చర్యను పాస్టర్లు తీవ్రంగా ఖండించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు.ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు నెహెమ్యా నాగరాజు రాయదుర్గం తాలూకా శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు తనయుడు కాలవ భరత్ రాష్ట్ర టిడిపి క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు ఈటె స్వామి దాసు టిడిపి పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి బి టి పి చిన్న కృష్ణ గారు పట్టణ పసుపులేటి నాగరాజు యువత పట్టణ అధ్యక్షుడు గోనబావి రమేష్ కళ్యాణదుర్గం పాస్టర్ల అధ్యక్షులు చల్లా కిషోర్ చౌదరి రాయదుర్గం తాలూకా గౌరవ అధ్యక్షులు బసవరాజు అధ్యక్షులు హరికృష్ణ ఉపాధ్యక్షులు సురేష్ సెక్రెటరీ సతీష్ దానియేలు ట్రెజరరీ జాన్ పాల్ రాయదుర్గం అర్బన్ పాస్టర్లు కన్వీనర్ హెచ్ ఆనంద్ మోషే కనేకల్ మండల కన్వీనర్ సోలమోను రాజు హోసన్న మినిస్ట్రీ సంఘ కాపరి పాల్ కొత్తపల్లి పి జాన్సన్ కమిటీ సభ్యులు ప్రసాద్ ప్రభాకర్ రాజు మారెన్న ఏసేపు ఆయా ప్రాంతాల నుండి దైవ సేవకులు విశ్వాసులు తదితరులు పాల్గొన్నారు

మానవత్వం మంట కలిసింది

అనారోగ్యంతో ఉన్న వృద్ధుడిని చెట్టు కింద వదిలేసిన బంధువులు

అక్కున చేర్చుకుని ఆర్డిటికీ తరలించిన పోలీసులు

బత్తలపల్లి ఏప్రిల్ 24 ప్రభాతవార్త

సమాజంలో రోజురోజుకు మానవత్వం మంట కలిసిపోతుంది. కన్నవారో, బంధువులో అనారోగ్యంతో ఉన్న వృద్ధుడిని రోడ్డు పక్కన చెట్టు కింద వదిలేసి చేతులు వదులుకున్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కున చేర్చుకుని చికిత్స నిమిత్తం ఆర్డిటి ఆసుపత్రికి తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలలోని మాల్యవంతం గ్రామ సమీపంలోని నార్పలకు వెళ్లే రహదారిలో ఓ చెట్టు కింద గుర్తుతెలియని వృద్ధుడిని వదిలిపెట్టి వెళ్ళారనే సమాచారాన్ని బత్తలపల్లి ఎస్సై సోమశేఖరకు అందించారు. వెంటనే ఎస్సై కానిస్టేబుల్ అనిల్ కుమార్, హోంగార్డ్ నరసింహులు కు ఆదేశించారు. దీంతో వారు ఆ ప్రాంతానికి చేరుకొని చెట్టు కింద నడవలేని స్థితిలో ఉన్న వృద్ధుడిని 108 అంబులెన్స్ లో ఆర్డిటి ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స అందించే విధంగా చర్యలు చేపట్టారు. సమాచారం తెలిసిన వెంటనే స్పందించి హాస్పిటల్ కి తరలించి మానవత్వం చాటుకోవడంతో బత్తలపల్లి పోలీసుల చొరవను అందరూ ప్రశంసించారు. ఈ సందర్భంగా కానిస్టేబుల్ అనిల్ కుమార్ హోంగార్డ్ నరసింహులను ఎస్ఐ సోమశేఖర్ సిబ్బందిని అభినందించారు.

గోల్డెన్ బెల్స్ పాఠశాలలో 97 ఉత్తీర్ణత

- నలుగురికి 570 మార్కులు-28 మందికి 500 కు పైగా మార్కులు

కళ్యాణదుర్గం ఏప్రిల్ 24 ప్రభాతవార్త : పట్టణంలోని గోల్డెన్ బెల్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో పదవ తరగతి పరీక్షల్లో 97 విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ ఫాదర్ జీన్స్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నలుగురు విద్యార్థులు 570 మార్కులు సాధించి పాఠశాల కీర్తి పతాకాన్ని ఎగురవేశారని తెలిపారు. అలాగే 28 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించాలని అలాగే 76 మంది విద్యార్థులు 400 కు పైగా మార్కులు సాధించారన్నారు. ఉత్తీర్ణులైన విద్యార్థులందరికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధించాలి

పుట్టపర్తి టౌన్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

కలెక్టరేట్ ముందు ధర్నా చేస్తున్న కార్మికులు

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుదించాలని, కార్మికుల సమ స్యలు పరిష్కరిం చాలని సిఐటి యు, బిల్డింగ్ వర్కర్స్ నాయకు లు డిమాండ్ చేశారు. బుధవారం ఆర్టీసీ డిపో నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించి అక్కడ భోగీలు, గంపలతో నిరసన తెలుపుతూ ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిఐటియు ప్రధాన కార్యదర్శి ఈ ఎస్ వెంకటేష్, జిల్లా భవన నిర్మాణ కార్మిక యూనియన్ ప్రధాన కార్యదర్శి బి. సాంబశివ పాల్గొని మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం 1214 మెమో వల్ల కార్మికులకు అమలు అయ్యే సంక్షేమ పథకాలు అన్ని రద్దు చేయడం దుర్మార్గమన్నారు. ఎన్నికల ముందు వైసీపీ ప్రభుత్వం రద్దు చేసిన సంక్షేమ పథకాలు అన్ని పునరుద్దిస్తామని గొప్పలు చెప్పిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11నెలలు అవుతున్న ఇచ్చినహామీలను నెరవేర్చకపోవడం అన్యాయం అన్నారు. ఇచ్చిన హామీని అమలు చేయకపోతే మంత్రులు, ఎమ్మెల్యేల నివాసాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలనుకున్న లేబర్ కోడ్స్ కు వ్యతిరేకంగా మే 20న జరిగే దేశవ్యాప్త సమ్మెలో భవన నిర్మాణ కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్మికుల సంక్షేమ పథకాలు అమలు కోసం వసూలు చేసిన సెస్ నిధులను కార్మికుల సంక్షేమానికి మాత్రమే ఖర్చు చేయాలన్నారు. అర్హులైన భవన నిర్మాణ కార్మికులకు సబ్సిడీతో రుణాలు అందించాలని, ప్రభుత్వం అమలు చేసి అన్ని పథకాలను వర్తింప చేయాలన్నారు. అనంతరం జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలోఆ సంఘం నాయకులు పాల్గొన్నారు.

మండలంలో విద్యా వ్యవస్థ కుదేలు!

సగం మంది విద్యార్థులు ఫెయిల్!

మండల టాపర్ ఒక్కరే! మిగిలిన వారి పరిస్థితి ఏమిటి?

విడపనకల్లు, ఏప్రిల్ 24 ప్రభాతవార్త

575 మార్కులు సాధించి మండల టాపర్ గా నిలిచిన జి. నరసింహారెడ్డి

మండలంలో విద్యా వ్యవస్థ పూర్తిగా కుప్పకూలింది. విద్యా ప్రమాణాలు ఏ స్థాయిలో ఉన్నాయో తాజాగా విడుదలైన పరీక్ష ఫలితాలు తేటతెల్లం చేస్తున్నాయి. ఉపాధ్యాయుల నిర్లక్ష్యం, పర్యవేక్షణ లేకపోవడం వల్ల విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలోకి నెట్టబడుతోంది. తాజాగా విడుదలైన పరీక్ష ఫలితాలు ఇందుకు నిదర్శనం. ఏకంగా సగం మంది విద్యార్థులు ఫెయిల్ కావడాన్ని చూస్తుంటే, ఇక్కడ పాఠశాలలు కొనసాగుతున్నాయా లేక మూతపడ్డాయా అనే అనుమానం కలుగుతోంది.ప్రభుత్వం లక్షలు కాదు, కోట్లు కుమ్మరిస్తున్నా ఫలితం శూన్యం. ఎందుకీ దుస్థితి? ఎవరు బాధ్యులు? మండల విద్యాధికారులు ఏం చేస్తున్నారు? ఉపాధ్యాయులు పాఠశాలలకు వెళ్తున్నారా? లేక ఇతర వ్యాపారాలు చేసుకుంటున్నారా? అనే ప్రశ్నలు ఇప్పుడు మండల ప్రజల మదిలో మెదులుతున్నాయి. మండలంలోని తొమ్మిది పాఠశాలల నుంచి మొత్తం 621 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా, వారిలో 309 మంది మాత్రమే ఉత్తీర్ణత సాధించారు. ఫలితంగా, 312 మంది విద్యార్థులు ఫెయిల్ కావడం గమనార్హం. మండల సగటు ఉత్తీర్ణత శాతం కేవలం 50 శాతంగా నమోదు కావడం పరిస్థితి తీవ్రతను తెలియజేస్తోంది.ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నా, విద్యార్థులకు సరైన విద్య అందడం లేదని ఈ ఫలితాలు రుజువు చేస్తున్నాయి. కొన్ని పాఠశాలల్లో పరిస్థితి మరీ దారుణంగా ఉంది. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చీకల గురికిలో కేవలం 21 శాతం మంది విద్యార్థులు మాత్రమే పాస్ అయ్యారు. అంటే ఆ పాఠశాలలో చదువుతున్న ప్రతి ఐదుగురు విద్యార్థుల్లో నలుగురు ఫెయిల్ అయ్యారన్నమా! ఇదే పరిస్థితి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాల్తూరు (47), జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హావలిగి (44), జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విడపనకల్లు (38) లలోనూ కొనసాగుతోంది. ఈ పాఠశాలల్లో సగం మంది విద్యార్థులు కూడా పాస్ కాలేకపోవడం విస్మయానికి గురిచేస్తోంది.మరోవైపు, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం విడపనకల్లు (65), జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొట్టాలపల్లి (75) పాఠశాలలు మాత్రం మెరుగైన ఫలితాలు సాధించడం గమనార్

సమానపనికి సమానవేతనం ఇవ్వాలి...!

మాట్లాడుతున్న రైతుసంఘం జిల్లా కార్యదర్శి జంగాలపల్లి పెద్దన్న

ధర్మవరం, ఏప్రిల్ 24(ప్రభాతవార్త)

సుప్రీం కోర్టు చెప్పినట్టు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని రైతుసంఘం జిల్లా కార్యదర్శి జంగాలపల్లి పెద్దన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక ఎన్జీఓహోంలో గురువారం సీఐటీయూ ఆధ్వర్యంలో మేడు ప్రిపరేషన్ సమావేశాన్ని నిర్వహించారు. ముందుగా కాశ్మీర్ ఉగ్రవాదుల దాడిలో మరణించిన వారికి సంతాపాన్ని ప్రకటించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రపంచ వ్యాప్తంగా కార్మికులారా ఏకంకండి అనే నినాదం తోప్రతి ఏడాది మేడే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. 8 గంటల పని దినం ఉండాలని కేంద్ర ప్రభుత్వ 44 కార్మిక చట్టాలలో 29 కార్మిక చట్టాలను కుదిస్తూ, నాలుగు కార్మిక కోడులుగా కుదించడం జరుగుతుందన్నారు. మే 20న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ జేవీరమణ, కో కన్వీనర్ల లు ఎల్ ఆదినారాయణ,అయూబ్ ఖాన్, రైతుసంఘం జిల్లా నాయకులు మారుతి, సీఐటీయూ నాయకులు హైదర్వలీ, చేనేత నాయకులు వెంకటస్వామి, అంగన్వాడీ, మున్సిపల్ కార్మికసంఘం నాయకులుపాల్గొన్నారు.

విద్యార్థులకు అనువుగా రైళ్ల రాకపోకలను పునరుద్ధరించండి

టీడీపీ,ఎస్సీ సెల్ నాయకుడు ఉమ్మల చంద్రశేఖర్

బత్తలపల్లి, ఏప్రిల్ 24 ప్రభాతవార్త

విద్యార్థులకు అనువుగా, నీట్ పరీక్షల దృష్ట్యా నిలిపివేసిన ధర్మవరం మచిలీపట్నం ట్రైన్ నం.17215, 17216, రైళ్ల రాకపోకలను పునరుద్ధరించాలని టిడిపి ఎస్సీ సెల్ నాయకులు ఉమ్మల చంద్రశేఖర్ విజ్ఞప్తి చేశారు. గురువారం బత్తలపల్లిలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ధర్మవరం నుంచి ప్రారంభమవుతున్న రైళ్లను తాత్కాలికంగా నిలిపివేసి అనంతపురం వరకే రాకపోకలను కొనసాగిస్తున్నారని దీనివల్ల విద్యార్థులు తీవ్ర అసౌకర్యానికి గురవుతారన్నారు. అదేవిధంగా ట్రైన్ నం. 17248, ధర్మవరం నర్సాపూర్ ఎక్స్‌ప్రెస్ రైలు కూడా కదిరి వరకే రాకపోకలు కొనసాగిస్తున్నారని దీనివల్ల విద్యార్థులు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. "మే" నెల 4న "నీట్"పరీక్ష నిర్వహిస్తున్నారని ఇంటర్మీడియట్ తరువాత జాతీయ స్థాయిలో వైద్య విద్య కోసం జాతీయస్థాయిలో అర్హత పరీక్ష నిర్వహిస్తున్నందున రాష్ట్రమంతటా ప్రధాననగరాలలో జరుగుతాయన్నారు. పరీక్షా సెంటర్లు అధికంగా రాష్ట్ర రాజధాని విజయవాడలోనే ఉంటాయని రాయలసీమ ప్రాంత విద్యార్థులు వేల సంఖ్యలో విజయవాడలో కోచింగ్ తీసుకుంటున్నారని గుర్తు చేశారు.కోస్తా ప్రాంత విద్యార్థులు కూడా ఇక్కడికి వచ్చి పరీక్షలు రాయాల్సి ఉంటుందని ఉన్నతాధికారులు గుర్తించి ధర్మవరంమచిలీపట్నం రైలును ధర్మవరంవరకు రాకపోకలు కొనసాగించాలని ముఖ్యంగా అదనపు బోగీలను జతచేసి రాక పోకలు పునరుద్ధరించి, విద్యార్థుల కష్టాలను పరిష్కరించాలని ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు.

ఈనెల 30 లోపు ఆర్‌డిటిసెట్‌కు దరఖాస్తులు ఆహ్వానం

అమరాపురం ఏప్రిల్ 24 ప్రభాతవార్త

మండలంలో పదవ తరగతి యందు 500 మార్కులకు పైగా వచ్చిన విద్యార్థులు ఈ నెల 30 తేదీలోపు ఆర్‌డిటి సెట్ కు గుడిబండ ఆర్డిటి ఫీల్డ్ ఆఫీసు నందు దరఖాస్తు చేసుకోవాలని ఆర్‌డిటి ఏటిఎల్ మీనాక్షి కోరారు. ముఖ్యంగా ఎస్సీ ఎస్టీ బీసీ కులానికి చెందినవారు ఆర్డిటి స్పాన్సర్ గా ఉంటే ప్రభుత్వ లేదా ప్రైవేట్ పాఠశాలలో చదివిన దరఖాస్తు చేసుకోవడానికి అర్హులే అని తెలిపారు. ఓసి మరియు బిసి కులానికి చెంది నాన్ స్పాన్సర్ అయినా వారు కేవలం ప్రభుత్వ పాఠశాలలో చదివి ఉంటే అర్హులని తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు దరఖాస్తు తో పాటు మార్క్స్ మెనూ, పాస్ ఫోటో, ఆధార్ కార్డు రేషన్ కార్డు జతపరచాలని కోరారు.

ఆరేళ్ళ బాలికపై కుక్క దాడి, తీవ్ర గాయాలు

కుక్క కాటుతో తీవ్రంగా గాయపడిన ఆరేళ్ళ వయసుగల పల్లవి

-ఉరవకొండ ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలిక

ఉరవకొండ, ఏప్రిల్ 24 ప్రభాతవార్త

ఆరేళ్ళ బాలిక పల్లవిపై వీధి కుక్క దాడి చేసి తీవ్రంగా గాయపర్చిన ఘటన బొమ్మనహాల్ మండలం కలవల్లతిప్ప క్యాంపు తార్కాపురంలో గురువారం ఉదయం చోటు చేసుకుంది. బాలిక తల్లిదండ్రులు తెలిపిన మేరకు వివరాల్లోకి వెళితే...ఉదయం బాలిక పల్లవి ఇంటి ముందర ఆడుకొంటుండగా బయటి నుండి వచ్చిన కుక్క ఒకటి ఇంట్లోకి వెళుతుండగా దాన్ని నియంత్రించడానికి యత్నించిన క్రమంలో కుక్క పల్లవిపై దాడిచేసి కొరికిందని తెలిపారు. బాలికను తల్లిదండ్రులు ఉరవకొండ ప్రభుత్వాసుపత్రికి తీసుకురాగా వైద్యులు బాలిక పల్లవికు చికిత్స నిర్వహించారు.

మీనుగ నాగరాజు ఆకస్మిక మరణం తీరని లోటు

-చిత్రపటంవద్ద నివాళులర్పించిన దళిత నాయకులు

ఉరవకొండ, ఏప్రిల్ 24 ప్రభాతవార్త

అంబేద్కర్ జయంతి రోజు పెద్దముష్టూరు గ్రామానికి చెందిన మీనుగ నాగరాజు ఆకస్మిక మరణం దళిత జాతికి తీరనిలోటని దళిత నాయకులు అన్నారు. గురువారం పట్టణంలోని ప్రభుత్వాసుపత్రి ముందు ప్రధాన కూడళిలో మీనుగ నాగరాజు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌కు నివాళులర్పించడానికి ర్యాలీలో పాల్గొన్న మీనుగ నాగరాజు కుప్పకూలిపోయి మరణించడం తమను తీవ్రంగా కలిచివేసిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్తూరు ఆనంద్ రాజు, మోపిడి వన్నూరుస్వామి, కోనాపురం ఎర్రిస్వామి, మీనుగ గోపాల్, లత్తవరం చంద్రశేఖర్, చాబాల సర్పంచ్ మల్లెల జగదీష్, చిన్నముష్టూరు ఎర్రిస్వామి, పొట్టిపాడు రాజశేఖర్, పెద్దముష్టూరు రామకృష్ణ, గంగమ్మ, రామాంజినేయులు, రాజేష్, ఉరవకొండ లాల్ ప్రసాద్, మధుబాబు, సుభాష్, ఎల్లన్న, మారెన్న, ఆమిద్యాల నారాయణస్వామి, కౌకుంట్ల ధనుంజయ, పురుషోత్తం, ఓబులేసు పాల్గొన్నారు.

మీనుగ నాగరాజు చిత్రపటంవద్ద నివాళులర్పిస్తున్న దళిత నాయకులు

మండల పరిషత్‌లో ఘనంగా పంచాయతీరాజ్ దినోత్సవం

-మహాత్మా గాంధీ, బి.ఆర్.అంబేద్కర్‌కు ఘన నివాళి

ఉరవకొండ, ఏప్రిల్ 24 ప్రభాతవార్త

మండల పరిషత్ కార్యాలయంలో మహాత్మా గాంధీ, బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటాలవద్ద నివాళులర్పిస్తున్న ఎంపీడీవో సిబ్బంది

చాబాల గ్రామంలో జరిగిన పంచాయతీరాజ్ దినోత్సవం దృశ్యం

వట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపీడీవో బి.వి.రవిప్రసాద్ ఆధ్వర్యంలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం ఘనంగా జరిగింది. సమావేశ భవనంలో జాతి పిత మహాత్మా గాంధీ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలవేసి పూజలు నిర్వహించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో బి.వి.రవిప్రసాద్ పంచాయతీరాజ్ దినోత్సవం గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ సీనియర్ అసిస్టెంట్ కేశవనాయక్, జూనియర్ అసిస్టెంట్ జావీద్‌బాషా, ఎంజీ ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో విమల, ఎంపీటీసీ వన్నూర్‌సాబ్, రేణిమాకుపల్లి కార్యదర్శి బాల వెంకటేష్, ఆర్‌డబ్ల్యూఎస్ సైట్ ఇంజనీర్ దాక్షాయణి, స్వచ్ఛభారత్ మండల కో ఆర్డినేటర్ జయప్రకాష్‌గౌడ్ సిబ్బంది పాల్గొన్నారు.

వజ్రకరూరు మండలం చాబాలలో... వజ్రకరూరు మండలం చాబాల గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ మల్లెల జగదీష్ ఆధ్వర్యంలో గురువారం పంచాయతీరాజ్ దినోత్సవం ఘనంగా జరిగింది. మహాత్మా గాంధీ, బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటాలకు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సి.ఎర్రిస్వామి, మాజీ ఉప సర్పంచ్ బండారు పరంధామ, అంబేద్కర్ బాలికల గురుకులం ఎస్ఎంసీ చైర్మెన్ చంద్రశేఖర్, డీలర్ నరసింహులు, రాంబాబు, మూర్తి, కార్యదర్శి నాగరాజు, వీఆర్‌వో సురేంద్ర, డిజిటల్ అసిస్టెంట్ జ్యోతి, విలేజ్ సర్వేయర్ భాను, ఇంజనీరింగ్ అసిస్టెంట్ ప్రమోద్, వీఆర్ఏ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

29న రాగులపాడులో ఆలయ భూముల కౌలుకు వేలాలు

-సమూహ ఆలయాల కార్యనిర్వహణ అధికారి అంగదాల క్రిష్ణయ్య

ఉరవకొండ, ఏప్రిల్ 24 ప్రభాతవార్త

విలేఖరులతో మాట్లాడుతున్న ఆలయ కార్యనిర్వహణ అధికారి అంగదాల క్రిష్ణయ్య

వజ్రకరూరు మండలం రాగులపాడు గ్రామంలో వెలసిన రామేశ్వరస్వామి, ఆంజినేయస్వామి, అహోబిలేశ్వరస్వామి ఆలయాలకు చెందిన 50.51 ఎకరాల భూములను ఈనెల 29వ తేదీన మంగళవారం ఉదయం 11 గంటలకు రామేశ్వరస్వామి ఆలయం ఆవరణంలో దేవాదాయ ధర్మాదాయశాఖ అధికారుల సమక్షంలో ఒక సంవత్సరం కాలానికి కౌలుకు ఇవ్వడానికి బహిరంగ వేలం నిర్వహించడం జరుగుతుందని వజ్రకరూరు సమూహ ఆలయాల కార్యనిర్వహణ అధికారి అంగదాల క్రిష్ణయ్య తెలిపారు. గురువారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ రామేశ్వరస్వామి ఆలయానికి చెందిన సర్వే నంబర్ 28లోని 10.72 ఎకరాలు, ఓబులేశ్వరస్వామి ఆలయానికి చెందిన సర్వే నంబర్ 56బిలోని 11.32 ఎకరాలు, సర్వే నంబర్ 99లోని 5.19 ఎకరాలు, ఆంజినేయస్వామి ఆలయానికి చెందిన సర్వే నంబర్ 264లోని 23.28 ఎకరాల భూమిని 30-04-2025 నుండి 31-03-2026 వరకు కౌలుకు ఇవ్వడం జరుగుతుందన్నారు. వేలంలో పాల్గనదలచిన వారు 1,000 రూపాయలు డిపాజిట్ చెల్లించాల్సి ఉంటుందన్నారు.

10వ తరగతి పరీక్షల్లో సత్తాచాటిన పేదింటి బిడ్డ

-571 మార్కులు సాధించిన తొండ్లం కార్తికేయ

ఉరవకొండ, ఏప్రిల్ 24 ప్రభాతవార్త

కార్తికేయ (571)

పట్టణంలోని ఎస్.కె.ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుకొంటున్న తొండ్లం కార్తికేయ అనే పేదింటి విద్యార్థి 10వ తరగతి పరీక్షా ఫలితాల్లో 571 మార్కులు సాధించి సత్తా చాటాడు. తొండ్లం మారుతి, తొండ్లం కమల దంపతుల కొడుకైన తొండ్లం కార్తికేయ తల్లిదండ్రులు పెట్టుకున్న ఆశలను నిలబెట్టి పట్టుదలతో చదివి అత్యుత్తమ మార్కులు సాధించి అందరి మన్ననలు పొందుతున్నాడు. తమ బిడ్డ మంచి మార్కులు సాధించినందుకు తల్లిదండ్రులు ఆనందానికి అవధుల్లేకుండా పోతోంది. కార్తికేయకు చదువు చెప్పిన గురువులకు వారు కృతజ్ఞతలు చెబుతున్నారు.

నింబగల్లులో పైప్‌లైన్ లీకేజీతో కలుషితమవుతున్న తాగునీరు..!

-క్రమం తప్పకుండా నీరు వదలడంలేదంటున్న ప్రజలు

ఉరవకొండ, ఏప్రిల్ 24 ప్రభాతవార్త

తాగునీటి పైప్‌లైన్ లీకేజీ అయి మురుగునీటితో కలుషితమవుతున్న దృశ్యం

మండల పరిధిలోని నింబగల్లు గ్రామంలో పైప్‌లైన్ లీకేజీ కారణంగా తాగునీరు మురుగు నీటితో కలిసి కలుషితమవుతోందని గ్రామ ప్రజలు వాపోతున్నారు. నీరు కలుషితం కాకుండా ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. గ్రామానికి నీటి సరఫరా కూడా క్రమ పద్ధతిలో జరుగడంలేదని ఈ విషయమై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి సిబ్బందిని సమన్వయంచేసి ఇబ్బందులు లేకుండా నీటిని సరఫరా చేయాలని ప్రజలు కోరుతున్నారు.

జిల్లా టాపర్ ఎం.షీజాను సన్మానించిన దూదేకుల సంక్షేమ సంఘం

-భవిష్యత్తులో మరింత రాణించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్ష

ఉరవకొండ, ఏప్రిల్ 24 ప్రభాతవార్త

విద్యార్థిని ఎం.షీజాను సన్మానించి జ్ఞాపికను అందిస్తున్న నూర్‌భాష మహమ్మద్ దూదేకుల సంక్షేమ సంఘం బాధ్యులు

10వ తరగతి పరీక్షా ఫలితాల్లో 596 మార్కులు సాధించిన పట్టణానికి చెందిన విద్యార్థిని ఎం.షీజాను (ఏఎస్ఐ ఎం.బాబయ్య, ఎం.శర్మస్‌బేగం కుమార్తె) నూర్‌భాష మహమ్మద్ దూదేకుల సంక్షేమ సంఘం కమిటీ గురువారం ఘనంగా సన్మానించింది. విద్యార్థిని ఎం.షీజాకు షాలువాకప్పి సన్మానించి జ్ఞాపికను అందించి అభినందించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు ఎన్.తయూబ్ మాట్లాడుతూ ఎం.షీజా భవిష్యత్తులో విద్యలో రాణించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు గంగవరం శర్మస్, టైలర్ శర్మస్, కమిటీ నాయకులు సిద్దయ్య, దస్తగిరి, భాష, బాబు, ఫకృద్దీన్, షమ్షుద్దీన్, వన్నూర్‌వలి, జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు, బాల్య వివాహాలు చట్టరిత్యా నేరం

-అవగాహన కార్యక్రమంలో రాకెట్ల పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ వెంకటేష్ నాయక్

ఉరవకొండ, ఏప్రిల్ 24 ప్రభాతవార్త

రాకెట్లలో జరిగిన అవగాహన కార్యక్రమం దృశ్యం

గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు, బాల్య వివాహాలు చట్టరిత్యా నేరమని వైద్యులు డాక్టర్ వెంకటేష్ నాయక్ అన్నారు. మండల పరిధిలోని రాకెట్ల పీహెచ్‌సీలో గురువారం పీసీ పీఎన్‌డీటీ చట్టం, బాల్య వివాహాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర ంగా డాక్టర్ వెంకటేష్ నాయక్, సీహెచ్‌వో నాగరంగయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్.ఎండీ.షఫీ మాట్లాడుతూ అమ్మాయిలకు 18 సంవత్సరాలు, అబ్బాయిలకు 21 సంవత్సరాలు నిండాకే పెళ్లి చేయాలని అంతకంటే తక్కువ వయసులో పెళ్లి చేయడం చట్టరిత్యా నేరమన్నారు. కొందరు తల్లిదండ్రులు మగపిల్లలపై మోజుతో గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు చేయించి గర్భంలో ఉన్నది ఆడబిడ్డని తెలిస్తే బ్రూణ హత్యలకు పాల్పడుతున్నారని ఇది చట్టరిత్యా నేరమని ఆడ, మగ ఇద్దరూ సమానమేనన్నారు. బాల్య వివాహాలవల్ల టీనేజ్ ప్రెగ్నెన్సీ వచ్చి పుట్టబోయే బిడ్డపై ప్రతికూల ఆరోగ్య ప్రభావంపడే అవకాశం ఉందన్నారు. అంతే కాకుండా పిల్లలు చనిపోయి పుట్టడం లాంటివి జరిగే అవకాశాలు ఉంటాయని వివరించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్లు శేఖర్, స్వర్ణలత, ఫార్మసీ ఆఫీసర్ మంగమ్మ, స్టాఫ్ నర్సులు, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

ఉరవకొండలో ఘనంగా సత్యసాయిబాబా ఆరాధన దినోత్సవం

-అవతార ప్రకటన క్షేత్రంలో అష్టోత్తర శతనామావళి పూజ, నగర సంకీర్తన -ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రిలో రోగులకు భోజన పొట్లాలు పంపిణీ

ఉరవకొండ, ఏప్రిల్ 24 ప్రభాతవార్త

బాలసాయి బాబా విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించిన దృశ్యం

ప్రభుత్వాసుపత్రిలో రోగులకు భోజన ప్యాకెట్లను పంపిణీ చేస్తున్న సత్యసాయి సేవా సమితి ప్రతినిధులు

సత్యసాయిబాబా ఆరాధనోత్సవాన్ని గురువారం సత్యసాయి సేవా సమితి పట్టణంలోని సత్యసాయి అవతార ప్రకటన క్షేత్రమైన ఉరవకొండలో ఘనంగా నిర్వహించింది. ఉదయం ఓంకారం, సుప్రభాత సేవ అనంతరం బాబాను కీర్తిస్తూ పట్టణంలోని ప్రధాన వీధుల్లో నగర సంకీర్తన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అవతార ప్రకటన క్షేత్రంకు చేరుకొని బాల సాయిబాబా విగ్రహానికి అష్టోత్తర శతనామావళి పూజ, మహా మంగళహారతి కార్యక్రమం నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. అనంతరం స్థానిక ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రిలో రోగులు వారి సహాయకులకు వైద్యురాలు డాక్టర్ కుముద చేతుల మీదుగా భోజన పొట్లాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవా సమతి ఉరవకొండ అధ్యక్షులు దాశెట్టి రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు సన్మానం

- విద్యార్థులకు సన్మానం చేసిన వార్డెన్ బాషా

అగళి, ఏప్రిల్ 24 ప్రభాతవార్త

మండల పరిధిలోని మధూడి బిసి బాయ్స్ హాస్టల్‌లో మంచి ప్రతిభ కనబర్చి మార్కులు సాధించి విద్యార్థులను వార్డెన్ సికిందర్ బాషా సన్మానించడంతోపాటు అభినందించారు. 10వ తరగతి పరీక్షల్లో కె.విశ్వనాథ్ 600లకుగాను 569, ప్రణీత్‌కుమార్ 548, జె.విశ్వనాత్ 522, మురళీమోహన్ 521 మార్కులు సాధించారని,ప్రభుత్వ హాస్టల్‌లో ఉండి మంచి మార్కులు సాధించినందుకు వార్డెన్ సదరు విద్యార్థులను సన్మానించి, అభినందించారు. చందన 586, నేహారెడ్డి 581 సదరు విద్యార్థులు ప్రైమరీ విద్యను గుత్తా కాన్మెంట్ అగళిలో చదువుకున్నారని, కళాశాల ప్రిన్సిపాల్ రఘురామ్‌తోపాటు పాఠశాల యాజమాన్యం వారిని అభినందించారు.

ఘనంగా టిడిపి మండల కన్వీనర్ జన్మదిన వేడుకలు

అమరాపురం ఏప్రిల్ 24 ప్రభాతవార్త

మండల కన్వీనర్ జన్మదిన వేడుకలు దృశ్యం

మండల పరిధిలోని విరపసముద్రం గ్రామం నందు టిడిపి మండల కన్వీనర్ గణేష్ జన్మదిన వేడుకలను గురువారం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకుల సమక్షంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ టిడిపి మండల కన్వీనర్ శివ రుద్రప్ప, సీనియర్ నాయకులు మారుతి ప్రసాద్ ,మాజీ ఎంపీపీ కృష్ణమూర్తి, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు జయకుమార్, యువ నాయకులు నాగోనపల్లి మంజునాథ్, విరుపసముద్రం మంజునాథ్, డీలర్లు నాగరాజ్ ,రమేష్ నవీన్, చెరువు సంఘం అధ్యక్షులు గురుసిద్ధప్ప, తిప్పేస్వామి, మార్కెట్ డైరెక్టర్ విరుపాక్షప్ప తదితరులు పాల్గొన్నారు.

రైల్వే జంక్షన్ అభివృద్ధి కమిటీ ఏర్పాటు

గుత్తి, ఏప్రిల్ 24 ప్రభాతవార్త



గుర్తింపు కార్డులను పంపిణీ చేసిన దృశ్యం

గుత్తి రైల్వే జంక్షన్ అభివృద్ధి కమిటీని గురువారం ఎంపి అంబికా లక్ష్మీనారాయణ ఆదేశాల మేరకు నూతనంగా ఏర్పాటు చేశారు. సభ్యులుగా సాధన స్కూల్ కరస్పాండెంట్ పిల్లెలి కృష్ణయ్య, గుత్తి కోట సంరక్షణ సమితి అధ్యక్షుడు విజయభాస్కర్‌చౌదరి, అనంతగిరి, రవికుమార్, ఆనంద బాబులను నియమించారు. ఈ మేరకు గురువారం రైల్వే స్టేషన్ మేనేజర్ సురేష్ వారికి గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు.

29న మున్సిపల్ కౌన్సిల్‌మీట్

గుత్తి, ఏప్రిల్ 24 ప్రభాతవార్త

గుత్తి మున్సిపాలిటీ కౌన్సిల్ సమావేశం ఈ నెల 29న నిర్వహిస్తున్నట్లు కమీషనర్ జబ్బార్‌మియా, చైర్‌పర్సన్ వన్నూరుబీ తెలిపారు. ఈ సమావేశానికి సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరుకావాలని ఆయన సూచించారు.

తిమ్మాపురం గురుకులంలో అటకెక్కిన చదువులు

పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో 38 మంది విద్యార్థులు ఫెయిల్

మెరుగు పడని ఉత్తీర్ణత శాతం

ప్రశ్నార్థకంగా విద్యార్థుల చదువులు

ఆందోళనలో విద్యార్థుల తల్లిదండ్రులు

కంబదూరు, ఏప్రిల్ 24, ప్రభాతవార్త

చైతన్యానికి వేదిక కావాల్సిన కొన్ని గురుకుల పాఠశాలలు అధ్వనంగా తయారవుతున్నాయి.పేద విద్యార్థులు విద్యను అభ్యసించేందుకు గురుకుల పాఠశాలలో ప్రభుత్వాలు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నప్పటికి కొన్ని గురుకుల పాఠశాలల్లో ఉపాధ్యాయుల నిర్లక్ష్య ధోరణి వల్ల విద్యార్థుల చదువులు అటకెక్కుతున్నాయి. కంబదూరు మండలం తిమ్మాపురం లోని బాలికల అంబేద్కర్ గురుకుల పాఠశాలలో విద్యార్థినిలకు సరైన విద్యాబోధన అందడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.200425 విద్యా సంవత్సరానికి సంబంధించి బుధవారం రోజున వెలువడిన పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో 82 మంది విద్యార్థులకు గాను 44 మంది ఉత్తీర్ణత సాధించగా 38 విద్యార్థులు పరీక్షల్లో ఫెయిల్ అయ్యారు. విషయం తెలుసుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు ప్రిన్సిపల్, పాఠశాల సిబ్బందిపై మండిపడుతున్నారు. తిమ్మాపురం గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయులు సొంత పనులకు ఇచ్చే ప్రాధాన్యత విద్యార్థుల చదువుల పట్ల చూపడం లేదని గ్రామస్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. గణితంలో 26 మంది విద్యార్థులు, ఇతరసబ్జెక్టుల్లో 12మంది విద్యార్థినిలు పరీక్షల్లో తప్పిపోయారు. జిల్లాలో 16 అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలు ఉండగా పరీక్షా ఫలితాల్లో తిమ్మాపురం చిట్టచివరి స్థానంలో ఉండటంగమనార్హం. పలుమార్లు ఉపాధ్యాయుల పంచాయతీ డీసీఓ ఆఫీస్‌కి చేరినట్లు సమాచారం. ప్రధానంగా ప్రిన్సిపల్ పర్యవేక్షణ లోపంవల్లే సమస్య కొరవడుతుందని అంటున్నారు. తిమ్మాపురం గురుకుల పాఠశాల పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ఉత్తీర్ణత శాతం మెరుగు పడకపోవడంతో విద్యార్థుల చదువులు ప్రశ్నార్థకంగా మారుతున్నాయి. మరోవైపు జిల్లా స్థాయి అధికారులు కూడా తిమ్మపురం గురుకుల పాఠశాల పై దృష్టి సాధించకపోవడంతో విద్యార్థుల చదువులు అంధకారంలోకి వెళ్తున్నాయి .విద్యార్థుల చదువుల విషయంలో పురోగతి గూర్చి పట్టించుకునే నాధుడే కరవయ్యారు. చదువులు చెప్పేందుకు సిబ్బంది రోజు వాదలాడుకోవడం తప్ప సరిగా విద్యాబోధన చేయడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికే పరీక్షా ఫలితాల్లో తిమ్మాపురం గురుకుల పాఠశాల సరైన ఉత్తీర్ణతశాతం సాధించకపోవడంతో అధికారులు ఉపాధ్యాయులకు నోటీసులు అందజేసినట్లు తెలుస్తుంది. ఉపాధ్యాయుల విద్యాబోధన మెరుగువడకపోతే విద్యార్థులచదువులను మధ్యలోనే మాన్పించిచేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని తల్లిదండ్రులు వాపోతున్నారు. అయితే 5 తరగతి నుంచి 10 వ తరగతి వరకు పాఠశాలల్లోనే స్థిరంగా చదువుకుంటున్నప్పటికీ ఇలాంటి ఫలితాలు రావడం విమర్శలకు తావిస్తుంది .ఇప్పటికైనా జిల్లా అధికారుల స్పందించి గురుకుల పాఠశాలలో చదువులను చెక్కపెట్టాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

బిజెపి సీనియర్ నాయకుడు కరే గౌడ్ మృతి

బ్రహ్మసముద్రం ఏప్రిల్ 24 ప్రభాతవార్త

మృతి చెందిన కరే గౌడు ఫైల్ ఫోటో

బ్రహ్మసముద్రం మండలం కోనాపురం గ్రామానికి చెందిన బిజెపి సీనియర్ నాయకుడు దండు కరేగౌడ్ గార్లదిన్నె మండలం అక్షర స్కూల్ వద్ద రెండు రోజుల నుండి తిరుగుతూ గురువారం మధ్యాహ్నం రెండు గంటలప్పుడు పడదెబ్బకు గురై చనిపోయాడు .ఇతను వేసుకున్న షర్టు వెనకాల టిప్ టాప్ టైలర్ అని ఉన్నది గమనించిన స్థానికులు ఇతను కళ్యాణదుర్గం ప్రాంతానికి చెందిన వ్యక్తి అని గుర్తించారు.మృతదేహం ప్రస్తుతం అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో మార్చురీకి తరలించి బంధువులకు సమాచారం తెలిపారు

శివాలయ నిర్మాణానికి రూ.50వేలు విరాళం అందించిన దాతలు...!

ధర్మవరం, ఏప్రిల్ 24(ప్రభాతవార్త)

శివాలయ నిర్మాణానికి విరాళాన్ని అందజేస్తున్నకృష్ణమూర్తి

పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న శివాలయ నిర్మాణానికి పట్టణానికి చెందిన లింగం క్రిష్ణమూర్తి, సుశీల దంపతులు రూ.50 వేలు విరాళం అందజేశారు. ఈ విరాళాన్ని షిర్డీసాయి బాబా ఆలయ కమిటి సభ్యులకు గురువారం అందజేశారు. దీంతో దాతలకు సాయిబాబా ఆలయ కమిటిసభ్యులు వీరనారాయణ కమిటిసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

కమీషనర్ ఏకపక్ష ధోరణి సరికాదు

గుంతకల్లు, ఏప్రిల్ 24 ప్రభాతవార్త

ఆ

04ATP24_04ATP24.qxd 24-04-2025 PM 11:25 Page 1

పిరికిపందల్లా అమాయక ప్రజల్ని కాల్చి చంపారు

- దమ్ముంటే భారత సైన్యంతో పోరాడండి - ఉగ్రదాడిపై రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత స్పందన
- ఉగ్రదాడిలో మృతులకు నివాళి.. కుటుంబ సభ్యులకు సానుభూతి

రాప్తాడు, ఏప్రిల్ 24 ప్రభాతవార్త

జమ్మూకాశ్మీర్‌లో ఉగ్రవాదులు పిరికిపందల్లా నక్కి నక్కి దాక్కుని అమాయకమైన పర్యాటకుల మీద దాడి చేసి చంపారని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు. పహల్గామ్ ఘటనలో మృతి చెందిన వారికి ఆమె కన్నీటి నివాళి అర్పించారు. అలాగే మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కనగానపల్లితో పాటు రాప్తాడు ఎంఎ డీఓ కార్యాలయంలో ఆమె అధికారులు, టీడీపీ నాయకులతో కలసి ఉగ్రదాడిలో మృతి చెందిన వారికి నివాళులర్పించారు. అనంతరం మృతులకు ఆత్మ శాంతి కలగాలని కాసేపు మౌనం పాటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ.. ఈ ఘటనలో భర్తలను కోల్పోయి తల్లడిల్లిన మహిళల రోదనలు తనను తీవ్రంగా కలిచి వేశాయని.. కొందరు కుటుంబ పెద్దను కోల్పోయి అనాథలుగా మారారన్నారు. ప్రధాన మంత్రి మోడీ నాయకత్వంలో జమ్మూ కాశ్మీర్ ప్రాంతం అభివృద్ధి చెందుతుంటే చూసి ఓర్వ లేక.. ఇలాంటి దాడులతో అక్కడ అల జడులు సృష్టించాలని చూశారన్నారు. భారతదేశం మీద కోపం ఉంటే అమాయక ప్రజలను బలి తీసుకోవడం కాదని, దమ్ముంటే భారత సైన్యంతో పోరాడాలన్నారు.అప్పుడు తెలుస్తుంది ఎవరు ఏంటో అని సునీత అన్నారు. ఇప్పటికే ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షా.. ఈ దాడి పట్ల తీవ్రంగా స్పందించారని.. భారత్ అనుకుంటే ఏం చేస్తుందో ఇప్పటికీ పాకిస్థాన్‌కి ఒక క్లారిటీ వచ్చిందన్నారు. రానున్న రోజుల్లో కచ్చితంగా దీనికి మర్చిపోలేని సమాధానం ఉంటుందన్నారు. మరో సారి భారత్ వైపు చూడాలంటేనే భయపడే విధంగా మోదీ చర్యలు తీసుకోవాలని.. యావత్ దేశం ఆయన వెంట ఉంటుందని ఎమ్మెల్యే సునీత అన్నారు.

పహల్గామ్‌లో మరణించిన వారికి సంతాపం వ్యక్తం చేస్తున్న పరిటాల సునీత, నాయకులు

ఆధిపత్య పోరుతో ఆగిన ఉపాధి హామీ పనులు

దిక్కుతోచని స్థితిలో ఉపాధిహామీ శ్రామికులు - చోద్యం చూస్తున్న అధికారులు

తాడిమర్రి ఏప్రిల్ 24, (ప్రభాతవార్త)

మండల పరిధిలోని రామాపురం గ్రామంలో ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ నియామకం విషయంలో కూటమి నాయకుల మధ్య ఆధిపత్య పోరుతో గత సంవత్సరం అక్టోబర్ నెల నుండి ఉపాధి హామీ పనులు నిలిచిపోయాయి. కూటమిలో నెలకొన్న విభేదాల వల్ల ఉపాధి పనులు కల్పించకపోవడంతో గ్రామంలోని సుమారు 450 మంది నిరుపేద ఉపాధి శ్రామికులు ఆకలి కేకలతో అలమటిస్తున్నారు. మండలంలో ఖరీఫ్ సీజన్లో వర్షాలు లేక కూటమి ప్రభుత్వం అత్యంత కరువు మండలంగా ప్రకటించింది.రోజు వారి కూలి పనికి పోదామన్న రైతులకి నీరు లేక బోరు బావులు ఎండిపోయి పంటలు సాగు చేయలేకపోతున్నారు. కూలి పని పోతే తప్ప పూట గడవని నిరుపేదల పరిస్థితి అగమ్య గోచరంగా మారింది.గ్రామంలో రైతుల వద్ద పనులు దొరక్కకుటుంబ పోషణ మరియు పిల్లల చదువుల కోసం ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లే ప్రమాదం ఏర్పడిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కరువు ప్రాంతంలో వలసల నివారణ కోసం కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టి పేదలకు ఉపాధి కల్పిస్తున్న విషయం తెలిసిందే, కానీ ఇక్కడ నాయకులే తమ స్వప్రయోజనాల కోసం ఉపాధి హామీ పనులను నిలిపివేసి వలసలను ప్రోత్సహించే విధంగా ప్రవర్తిస్తున్నారని ఆవేదన చెందుతున్నారు. గత ఎనిమిది నెలలుగా గ్రామంలో ఉపాధి పనులు చేపట్టకపోవడంపై గ్రామ సర్పంచ్ కుంటాల పుల్లయ్య మార్చి నెల 22 వ తేదీన జరిగిన సర్వసభ్య సమావేశంలో అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. సర్వసభ్య సమావేశం జరిగి 33 రోజులు గడిచినా ఇంత వరకు అధికారులు ఉపాధి హామీ పనులు మాత్రం మొదలు పెట్టడం లేదు. అధికారులు మాత్రం సూచి చూడనట్లు తెలిసి తెలియనట్లు వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు వాపో తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామంలో ఉపాధి హామీ పనులు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుచున్నారు.

ఉగ్రదాడి మృతులకు నివాళులు అర్పించిన ప్రభుత్వ విప్ కాలవ

రాయదుర్గం, ఏప్రిల్ 24 ప్రభాతవార్త:

జమ్మూకాశ్మీర్‌లోని పెహల్గామ్‌లో ఉగ్రదాడిలో మరణించిన 28మంది భారత పౌరులకు టిడిపి ఘన నివాళి సమర్పించింది. ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు అధ్యక్షతన గురువారం పట్టణంలోని ఒకటవ వార్డులో జరిగిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సమావేశంలో ఉగ్రదాడిలో మరణించిన వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ మౌనం పాటించారు. భారత పర్యాటకులపై ఉగ్రవాదుల దుశ్చర్యను కాలవ తీవ్రంగా ఖండించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. ఇది పరికిపందేల చర్యగా ఆయన అభివర్ణించారు. ఏన్డీయే పాలనలో కాశ్మీర్లో ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించటం, పెట్టుబడులు పెరిగి రాష్ట్ర అభివృద్ధికి అడుగులు పడుతుండటాన్ని జీర్ణించుకోలేని పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు ఈ విధంగా పర్యటకులపై విక్షణా రహితంగా దాడులు చయ టం సహించరాని నేరమన్నారు. భారత్ ఎప్పుడూ ప్రపంచ శాంతినే కోరుకుంటోందన్నారు. ఉగ్రవాదులు ప్రయోగించిన ప్రతి తూటాకు తగిన సమయంలో భారత్ తప్పక సమాధానం ఇస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణాధ్యక్షుడు రాజు, తెదేపా నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

నివాళులు అర్పిస్తున్న ప్రభుత్వ విప్, తెదేపా నాయకులు

నారాయణ సేవలో పాల్గొన్న వేలాదిమంది భక్తులు

పుట్టపర్తి రూరల్ ఏప్రిల్ 24 ప్రభాతవార్త :

సత్య సాయి బాబా ఆరాధన మహోత్సవంలో భాగంగా హిల్ వ్యూ స్టేడియంలో నిర్వహించిన నారాయణ సేవలో వేలాది మంది భక్తులు పాల్గొన్నారు. బుధవారం సత్యసాయి ఆరాధన మహోత్సవం హిల్ వ్యూ స్టేడియంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శాసన సభ్యురాలు పల్లె సింధూర రెడ్డి,మంత్రి మాజీ పల్లె రఘునాథ్ రెడ్డి, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన తరువాత వేలాది మంది భక్తులకు అన్న ప్రసాదములతో పాటు మహిళలకు చీరలు పురుషులకు దోతీలను పంపిణీ చేశారు. అనంతరం రత్నాకర్ మాట్లాడుతూ ఈ సంవత్సరం బాబా 100 వ జన్మదిన వేడుకలకు దేశ విదేశాల నుండి లక్షలాదిమంది సాయి భక్తులు పాల్గొంటున్నారన్నారు. సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ ద్వారా వికలాంగులకు దివ్యాంజన్ పథకం కింద కృత్రిమ అవయవాలను ఉచితంగా అందిస్తున్నా రన్నారు, కల్పతరువు పథకం ద్వారా లక్షలాది మొక్కలను నాటే కార్యక్రమం చేపడుతుందన్నారు. అమృత కలశం ద్వారా నిరుపేద కుటుంబాలకు నిత్యాసర వస్తువులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. యువతకు వారు ఎంచుకున్న రంగంలో శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించేందుకు శిబిరాలు ఏర్పాటు చేశారన్నారు. అనంతరం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ సత్యసాయి మానవసేవయే మాధవసేవ అన్న సూక్తితో తాము సేవ చేస్తున్న మన్నారు. జయంతి వేడుకలకు ప్రభుత్వం పరంగా తగిన సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సత్య సాయి సేవా సంస్థల జాతీయ అధ్యక్షుడు నిమిష్పాండే, గ్లోబల్ కౌన్సిల్ చైర్మన్ చక్రవర్తి, ట్రస్టు సభ్యులు నాగానంద, ఐ ఎస్ ఎన్ ప్రసాద్, మనోహర్శెట్టి, డీఎస్పీ విజయ్ కుమార్ సీఐ సునీత ఆధ్వర్యంలో పోలీసులు తగు బందోబస్తు నిర్వహించారు. పట్టణంలో వాసవి నివాస్, చిత్రావతి రోడ్, గోకులం, ప్రశాంతి గ్రామం తదితర ప్రాంతాల్లో అన్నదాన కార్యక్రమాన్ని, మంచినీటి, మజ్జిగ, పంపిణీ కార్యక్రమాలను చేపట్టారు.

నారాయణ సేవలో పాల్గొన్న ఆర్జే రత్నాకర్ మాజీ మంత్రి పల్లె. ఎమ్మెల్యే సింధూర రెడ్డి

పంచాయితీ రాజ్ వ్యవస్థ బలోపేతంతోనే గ్రామస్వరాజ్యం సాధ్యం

- జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ

అనంతపురం సిటీ, ఏప్రిల్ 24 ప్రభాతవార్త

పంచాయితీరాజ్ వ్యవస్థ బలోపేతంతోనే గ్రామ స్వరాజ్య స్థాపన సాధ్యమవుతుందని జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ పేర్కొన్నారు. జాతీయ పంచాయితీ రాజ్ దినోత్సవాన్ని జిల్లా పరిషత్‌లో ఘనంగా నిర్వహించారు. జిల్లా పరిషత్ ప్రాంగణంలోని మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ నివాళులు అర్పించారు. అనంతరం డిపిఆర్‌సి సమా వేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జడ్పి చైర్మన్ బోయ గిరిజ మ్మ ముఖ్య అతిథిగా హారజై తొలుత కశ్మీర్‌లో ఉగ్రవాదుల దాడిలో మృతి చెందిన వారికి నివాళులు అర్పించి, మౌనం పాటించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చైర్మన్ మాట్లాడుతూ.. గ్రామ స్వరాజ్య స్థాపన లక్ష్యం గా మహాత్మా గాంధీ కలలు గన్నారన్నారు. మహాత్మా గాంధీ కన్న కలలను మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రజల ముంగిటకే అభివృద్ధి, సంక్షేమాన్ని తీసుకెళ్లాన్నారు. అనంతరం పంచాయితీ రాజ్ వ్యవస్థలో భాగమై ఉ త్తమ సేవలు అందించిన సిబ్బందికి జడ్పి చైర్మన్ చేతులు మీదుగా ప్రశంసా పత్రాలను అందించారు. కార్యక్రమంలో జడ్పి డిప్యూటీ సీఈఓ వెంకట సుబ్బయ్య, డిపిఓ కార్యాలయ ఏఓ నాగరాజు తోపాటు పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాలులు అర్పిస్తున్న జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ

ఉత్తమ అధికారులకు అవార్డులు అందిస్తున్న జడ్పి చైర్మన్

బోన్ మారో ట్రాన్స్ ప్లాంటేషన్ పై అవగాహన సదస్సు

అనంతపురం వైద్యం ఏప్రిల్ 24 ప్రభాతవార్త

సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు బోన్ మారో ట్రాన్స్ ప్లాంటేషన్ ద్వారా వ్యాధి నివారణ చేయవచ్చు అనే అంశంపై ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరిండెంట్ కే ఎస్ ఎస్ వెంకటేశ్వరరావు సంకల్ప ఫౌండేషన్ ప్రతినిధులు హాజరై మాట్లాడుతూ జి జి హెచ్ లోని గైనిక్ వార్డులో ఉన్న తల సేమియా ప్రివెంటు కేర్, మేనేజ్మెంట్ పేరు ద్వారా ఆబ్జిక్స్ అండ్ గైనిక్ విభాగము వచ్చు 20 వారాల లోపు ఉన్న గర్భవతులు అందరికీ రక్త సంబంధిత వ్యాధులకు సంబంధించిన స్క్రీనింగ్ టెస్ట్ చేసి గర్భస్థ శిశువులకు రక్త సంబంధిత వ్యాధులు ఉన్నది లేనిది నిర్ధారించడానికి ఇప్పటివరకు 1500 మంది గర్భవతులకు స్క్రీనింగ్ చేయగా 40 మంది గర్భస్థ శిశువులకు రక్తసంబంధిత వ్యాధులు నిర్ధారించామని, తలస్సేమియా మేనేజ్మెంట్ కేర్ కార్యక్రమంలో భాగంగా తలసేమియా ఉన్నటువంటి చిన్న పిల్లలకు చిన్నపిల్లల విభాగం నందు వైద్య సేవలు అందిస్తూ వారికి బోన్ మారో ట్రాన్స్ ప్లాంటేషన్ హెచ్ ఎల్ ఎ టైపు టెస్ట్ నిర్వహించామని తెలిపారు. ఇప్పటివరకు 15 మంది తలస్సేమియా చిన్నపిల్లలకు బోన్ మేర ట్రాన్స్ ప్లాంటేషన్ టెస్ట్ కు సరిపోయారని వారిలో. 8 మంది పిల్లలు ఫుల్ మ్యాచింగ్ కు, 7 మంది పిల్లలు హాఫ్ మాచింగ్ బోన్ మారో ట్రాన్స్‌ప్లాంటేషన్ చేయాల్సి ఉంటుందని దీని ద్వారా 15 మంది తలస్సేమియా పేషెంట్స్ కి పునర్జన్మను ప్రసాదించిగలుగుతామని వారు తెలాపారు.ఈసంధర్భంగా సంకల్ప ఫౌండేషన్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో చిన్న పిల్లల విభాగం ఆచార్య డాక్టర్ రవికుమార్, డిప్యూటీ ఆర్ఎంఓ డాక్టర్ జి హేమలత, చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ ప్రవీణ్ దిన్ కుమార్ డాక్టర్ శంకర్ నారాయణ మరియు సంకల్ప్ ఇండియా ఫౌండేషన్ ఎమోటో ఆంకాలజిస్ట్ డాక్టర్ మోహన్ రెడ్డి, అభిజిత్, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

తల సేమియా బాధిత చిన్నారులతో జిజిహెచ్ సూపరిండెంట్ కెఎస్ఎస్ వెంకటేశ్వరావు, సంకల్ప ఫౌండేషన్ ప్రతినిధులు)

పుట్టపర్తిలో వైభవంగా సత్య సాయి ఆరాధన మహోత్సవం..

వేలాదిగా పాల్గొన్న సత్యసాయి భక్తులు - ప్రేమ ప్రవాహిని రథాలు ప్రారంభం
మహా నారాయణ సేవలో పాల్గొన్న వేలాదిమంది భక్తులు.

పుట్టపర్తి రూరల్ ఏప్రిల్ 24 ప్రభాతవార్త

సేవే మార్గంగా, ప్రేమే లక్ష్యంగా నిస్వార్థమైన సేవను పుట్టపర్తిని కేంద్రంగా చేసుకొని ప్రపంచానికి చాటి చెప్పిన భగవాన్ సత్యసాయి బాబా 14వ ఆరాధన మహోత్సవం ప్రశాంతి నిలయంలో గురువారం వైభవంగా జరిగింది. ఈ వేడుకలు ఉదయం ఎనిమిది గంటలకు సాయి కులవన్ సభ మండపంలో వేదమంత్ర పఠనంతో ప్రారంభమయ్యాయి. అనంతరం సంగీత కళాశాల ఆధ్వర్యంలో సాయి పంచరత్న క్రితిష్ అను సంప్రదాయ సంగీత కచేరిని నిర్వహించారు. అనంతరం సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మే మెంబర్ ఎస్ఎస్ నాగనంద మాట్లాడుతూ సత్య సాయి సెంట్రల్ ట్రస్ట్ ద్వారా అందిస్తున్న సేవలు గురించి తెలియజేశారు. భగవద్గీతకు,సత్యసాయి వచనాలకు మధ్య ఉన్న సామీప్యతను తెలియజేసే విధంగా ఆయన ప్రసంగించారు. అనంతరం సత్యసాయి అవతార వైభవాన్ని వీక్షణా పరికరాల ద్వారా ప్రదర్శించారు. తదుపరి సత్యసాయి ప్రేమ ప్రవాహని రథం పోస్టర్లు మేనేజింగ్ ట్రస్ట్ ఈ ఆర్ జె రత్నాకర్, గ్లోబల్ కౌన్సిల్ చైర్మన్ కే ,చక్రవర్తి , ట్రస్ట్ సభ్యులు ఎస్ ఎస్ నాగానంద్, మనోహర్శెట్టి, ఐ ఎస్ ఎన్ ప్రసాద్, భారతదేశ సేవా సంస్థల అధ్యక్షుడు నిమిష్పాండే, తో కలిసి విడుదల చేశారు. ఈ ప్రేమ వాహిని ప్రతాలు సత్యసాయి సేవా సంస్థలలోని ఐదు జోన్లలో ప్రయాణం చేసి తిరిగి 2026 నవంబర్ 23న పుట్టపర్తి చేరుకుంటాయని తెలిపారు. అనంతరం సత్యసాయి హిల్ హిస్ స్టేడియంలో ఏర్పాటు చేసిన మహా నారాయణ సేవలో ట్రస్ట్ సభ్యులందరూ పాల్గొన్నారు. తిరిగి సాయంత్రం నాలుగు గంటలకు వేదమంత్రాలతో ప్రారంభించి కుమారి ఉత్తర ఉన్ని కృష్ణన్ వారి బృందం ప్రదర్శించిన అద్భుతమైన కర్ణాటక సంగీత గాన కచేరి చూపరులను ఎంతగానో మంత్రముగ్ధులను చేసింది . అనంతరం ట్రస్ట్ వర్గాలు వారి బృందాన్ని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వేలాది మంది సాయి భక్తులతో పాటు సేవాదళ్ సభ్యులు సాయి విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

. ప్రేమ వాహిని పోస్టర్లను విడుదల చేస్తున్న ట్రస్టు సభ్యులు

సంగీత కచేరి నిర్వహిస్తున్న ఉత్తర ఉన్ని కృష్ణన్ బృందం

కరెంటుకు కరెన్సీ కనెక్షన్

- చెప్పేది ఒకటి చేసేది మరొకటి - విద్యుత్ నియంత్రికల ఏర్పాటులో దోబూచులాట - కాళ్లరిగేలా విద్యుత్ కార్యాలయం చుట్టు రైతుల నిరీక్షణ - ఎస్టిమేట్ ప్రకారం డిడిలు చెల్లించిన అర్హత గల రైతులకు మొండిచేయి

చిలమత్తూరు, ఏప్రిల్ 24 ప్రభాతవార్త

కరెంటుకు కరెన్సీ కనెక్షన్ ముట్టచెపితే గాని విద్యుత్ నియంత్రికల ఏర్పాటు జరిగేలా లేదు, రైతులు కాళ్ళరిగేలా తిరుగుతున్నా మెటీరియల్ రాలేదని జవాబులు. వారికి అనుకూలంగా వుంటే ఓ లెక్క, అనుకూలంగా లేకపోతే పనిజరగదు ఇది పక్క. ఇది ఎక్కడో కాదు చిలమత్తూరు మండల కేంద్రంలోని అసిస్టెంట్ సబ్ ఇంజనీర్ (ఏఇ) కార్యాలయం ప్రస్తుతం రైతుల నోళ్ళల్లో వివాదాస్పందగా మారింది. కాంట్రాక్టర్లు, అధికారుల మెచ్చిలి చెలిమి రైతుల నుండి లేబర్ చార్జెస్ వసూలు మరీ డబ్బు ఇవ్వందే పని జరగదు అని బహిర్గతంగా మండలంలో కొంత మంది వ్యక్తులు విమర్శిస్తున్నారు. వివరాలు ఇలా వున్నాయి. చిలమత్తూరు మండలం పెద్దిరెడ్డిపల్లికి చెందిన రైతు మాలరామప్ప తన పొలంలో వేసుకున్న బోరుకు సంబంధించి ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటుకై విద్యుత్ ఎఇని సంప్రదించగా అప్పట్లో ఎఇ గత ఏడాది జూన్ 24వతేదీన ఎస్టిమేట్ వేయడంతో 2024 జూన్ నెల 27న ఎస్టిమేట్ డబ్బు 88,706 రూపాయలు ఆన్‌లైన్ ద్వారా చెల్లించారు. అప్పటి నుండి ఇప్పటి వరకు రైతు మాల రామప్పకు ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు కాక కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ నానా అవస్థలు పడుతున్నారు. రైతు మాల రామప్పతో పాటు ఇతని కుమారుడు చిరంజీవి సమస్యను ప్రభాతవార్త దృష్టికి తీసుకొచ్చారు. రామప్ప కుమారుడు చిరంజీవి మాట్లాడుతు కుల ప్రాదిపదికన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటు చేయడం భాధాకరమని ఆరోపించారు. లంచాలు ఇచ్చుకొనే స్థితిలో తాము లేమన్నారు. విద్యుత్ అధికారులు రైతుల పట్ల నిర్లక్ష్యం చూపుతున్నారని పై అధికారులు రైతుల సమస్యలను దృష్టిలో వుంచుకుని సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ ఏడాది జనవరి 20వతేదీన పుట్టపర్తి విద్యుత్ శాఖ అధికారి సూపరిం టెండెంట్ ఇంజనీర్ నుండి విద్యుత్ నియంత్రిక ఏర్పాటు చేయాలని ఆదేశాలు ఇచ్చినా అవి బేఖాతర్. కాని ఇక్కడ పనిచేస్తున్న మెటీరియల్ డ్రా కావడం లేదని, శాఖ ఉన్నతాధికారి అయిన సెక్షన్ ఇంజనీర్‌ను సంప్రదించి మెటీరియల్ డ్రా చేపించాలని చెప్పడం గమనార్హం.

కార్యాలయం ఎదుట ఆవేదన వ్యక్తం చేస్తున్న రైతు



ఎస్టిమేట్ వేసిన కాగితం

డబ్బులు చెల్లించిన ఆన్‌లైన్ రిసిప్ట్

ఆ ఊర్లకు అపర భగీరథుడు

- దశాబ్దాల సమస్యను పరిష్కరించిన సర్పంచు - రెండు గ్రామాల ప్రజల దాహం తీర్చిన సర్పంచు శివరామయ్య -సొంత నిధులతో రోడ్లకు ఇరువైపులా ముళ్లకంపల తొలగింపు - గ్రామంలో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి రూ.2కే మినరల్ వాటర్ - ఆర్థిక ఇబ్బందులు ఉన్న వారికి ఇతోదిక సాయం

రోడ్డుకు ఇరువైపులా ముళ్లకంపలు తొలగిస్తున్న సర్పంచు శివరామయ్య



వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసిన దృశ్యం

బోరు వేయిస్తున్న దృశ్యం

పైపులైన్ గురించి అధికారులతో చర్చిస్తున్న సర్పంచు

. పైపులైన్ పనులను ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీతో కలిసి పరిశీలిస్తున్న సర్పంచు

మజ్జిగ కేంద్రం ఏర్పాటు చేసిన దృశ్యం

పుట్లూరు, ఏప్రిల్ 24 ప్రభాతవార్త

అవును...ఆయన ఆ ఊర్లకు అపర భగీరథుడే, దశాబ్దాలుగా గొంతెండి అల్లాడుతున్న ప్రజల దాహం తీర్చాడు. తనను ఎన్నుకున్న వారి నీటి కష్టాలు తీర్చాల్సిందేనని పట్టుపట్టాడు. చివరకు ప్రజాప్రతినిధులతో సమస్యలు చర్చించి 50, 60 ఏళ్లుగా నానుతున్న సమస్యను పరిష్కరించాడు. ఎన్నికల్లో తాను ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నాడు. అతనే పుట్లూరు మండలం కందిగోపుల గ్రామ పంచాయతీ సర్పంచు శివరా మయ్య. అభివృద్ధి మాటల్లోనే కాదు..చేతల్లో చేసి చూపించిన శివరామయ్యపై "వార్త"ప్రత్యేక కథనం.

పుట్లూరు మండలం కందికాపుల, చింతకుంట గ్రామాలు వున్నాయి. తాడిపత్రి పట్టణానికి 12 కిలోమీటర్ల దూరంలో ఈ రెండు గ్రామాలు వుంటా యి. కానీ శింగనమల నియోజకవర్గం పరిధిలో వుంటాయి. వ్యవసాయ ఆధారిత గ్రామాలు ఇవి. 90శాతం పైగా రైతులు, రైతు కూలీలు, చీనీ, అరటి, మొక్కజొన్న కరివేపాకు వంటి పంటలు అధికంగా పండిస్తారు. అయితే సమీపంలోనే రెండు కిలోమీటర్ల దూరంలో దిగువపల్లి వుంది. అక్కడి వరకు తాగునీరు పుష్కలంగా అందుతుంది. కానీ కందికాపుల, చింతకుంట గ్రామాలకు మాత్రం చేతిపంపులే ఆధారం, లేదా బోర్ల ద్వారా వచ్చే కొద్దిపాటి నీరు తీసుకోవాలి. వర్షాకాలంలోనే ఈ గ్రామాల్లో దాహం కేకలు వినిపిస్తాయి. బిందెలు పట్టుకుని నీటి కోసం పరిగెడుతుంటారు. ఇక వేసవిలో పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించుకో వచ్చు. వర్షాకాలంలో కూడా ట్యాంకర్లతో నీరు సరఫరా చేయాల్సిన దుస్థితి. ఈ నేపథ్యంలో మూడేళ్ల క్రితం సర్పంచు ఎన్నికలు జరిగాయి. ప్రధాన పోటీదారుగా వున్న శివరామయ్య తనను గెలిపిస్తే తాగునీటి సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అంతే ఆ గ్రామపంచాయతీ ఓటర్లు శివరామయ్యను అఖండ మెజార్టీతో సర్పంచుగా గెలిపించారు. సాధారణంగా ఎన్నికల్లో గెలిచిన వెంటనే తమకు ఓటు వేసిన ప్రజలను మర్చిపోవడం పరిపాటి. అయితే శివరామయ్య అలాకాదు. సర్పంచుగా బాధ్యతలు చేపట్టిన వెంటనే రెండు గ్రామాల అభివృద్ధికి రంగంలోకి దిగారు. సాధారణ పౌరుడిలా ప్రజల్లో కలిసిపోయి వారి కష్టసుఖాల్లో పాలుపంచుకున్నారు. రోడ్డుకు ఇరువైపులా కంపచెట్లు పెరిగిపోయి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే తన సొంత నిధులు వెచ్చించి వాటిని తొలగించారు.

దీంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. అలాగే చింతకుంట గ్రామంలో భైరవస్వామి ఆలయం వుంది. అక్కడ ఉగాది ఉత్సవాలు ఘనంగా జరుగుతాయి. స్వామి దర్శనానికి వచ్చిన భక్తులకు మంచినీరు, మజ్జిగ సరఫరా చేశారు. గ్రామంలో తీవ్రనీటి ఎద్దడి గుర్తించి బోరుబావిని తవ్వించారు. గ్రామంలో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి రెండు రూపాయలకే 20 లీటర్ల మంచినీటిని అందిస్తున్నారు. ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న వారికి, వైద్యం కోసం ఎంతోమందికి సాయం చేస్తున్నారు. తన పుట్టిన రోజు వేడుకలు కూడా చిన్నపిల్లల నడుమ జరుపుకుంటున్నారు.

వైసిపిలో ఉంటే అభివృద్ధి శూన్యమని, టిడిపిలో చేరి : వైసిపి రెబల్ అభ్యర్థిగా పంచాయతీ ఎన్నికల్లో పోటీచేసి సర్పంచ్‌గా గెలుపొందిన శివరామయ్య ఆ ప్రభుత్వంలో గ్రామ అభివృద్ధి సాధ్యం కాదనుకొన్నారు. అంతేకాకుండా అప్పటి ఎమ్మెల్యే సహకారం లేకపోవడంతో తన అనుచరులతో కలిసి బండారు శ్రావణిశ్రీ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీ గెలుపుకోసం సాయశక్తులా కృషిచేసి పంచాయతీలో తెలుగుదేశంపార్టీకి మెజార్టీ చూపించారు. పార్టీ అధికారంలోకి రాగానే గ్రామ అభివృద్ధి ఏంటో చేసి చూపించారు.

తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం : కందికావుల, చింతకుంట గ్రామాల్లో దాదాపు 350 ఇళ్లు వున్నాయి. వెయ్యి మందికి పైగా జనాభా ఉన్నారు. వర్షాకాలం, వేసవి కాలం అనే తేడా లేకుండా ఇక్కడి ప్రజలు తాగునీటి కోసం పడే కష్టాలు అన్నీఇన్నీ కావు. దీంతో ఎన్నికల్లో తాను ఇచ్చిన హామీ నెరవేర్చేందుకు శివరామయ్య తొలి అడుగు వేశారు. గండికోట జలాశయం నీరు తీసుకుని రావడమే శాశ్వత పరిష్కారమని గుర్తించారు. వెంటనే సంబంధిత అధికారులను కలిసి చర్చలు జరిపారు. స్థానిక ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ఎదుట ప్రతిపాదనలు పెట్టారు. ఆమె కూడా తోడ్పాటు అందించడంతో గండికోట నీరు తెచ్చేందుకు దిగువపల్లి సంపు నుండి పైపులైన్ పనులు ప్రారంభించారు. త్వరలోనే పనులు పూర్తయి తాగునీరు అందించేందుకు చర్యలు చేపట్టారు. నిత్యం ప్రజాసమస్యలపై స్పందించి గ్రామ అభివృద్ధి కోసం పాటు పడుతున్న శివరామయ్యను అభినందించాల్సిందే.